జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 278 విశాఖపట్నం బుధవారం 24 జూన్ 2021 8 పేజీలు వెల : 5.00



## భవిష్యత్తులో విభజనవాదం రాకూడదనే ఈ ఆలోచన:అవంతి

గుంటూరు,జూన్ 23, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఉద్దేశమని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి అవంతి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏపీలో పరిపాలన రాజధాని తరలింపు చట్ట ప్రకారమే జరుగుతుందని తెలిపారు. అదే విధంగా, భవిష్యత్తులో విభజన వాదం తలెత్తకూడదనే ఈ ఆలోచన చేసినట్లు పేర్కొన్నారు. సీఎం వైఎస్ జగన్ విజన్ ఉన్న నాయకుడని కొనియాడారు. త్వరలో పరిపాలన రాజధానిగా విశాఖ అవుతుందని చెప్పారు.

# అడ్డూ, అదుపు లేకుండా...

# విశాఖలో భూ దందా..!



విశాఖపట్టణం, జూన్ 23, ప్రజాపాలన ప్రతినిధి: విశాఖ బ్రిటిష్ వారి కాలంలో జిల్లాగా ఏర్పడింది. వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న ప్రాంతమిది. తరువాత కాలంలో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు విశాఖ నుంచే ఏర్పడ్డాయి. అంటే ఒకపుడు ఉత్తరాంధ్రా అంతా విశాఖ జిల్లాగానే ఉండేదన్న మాట. ఇక విశాఖ విభజన ఏపీలో ఇప్పటికీ పెద్ద జిల్లావే. విశాఖలో మొదటి నుంచి ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. అలాగే పారిశ్రామిక విస్తరణ జరిగిన తరువాత అనేక ఇతర పరిశ్రమలు కూడా వచ్చాయి. ఇక విశాఖలో నలభయేళ్ల క్రితం వరకూ జనాభా గట్టిగా అయిదారు లక్షలు మాత్రమే. కార్పోరేషన్ గా ఏర్పడింది కూడా ఆనాడే.విశాఖలో ప్రభుత్వ భూములకు కొదవ లేదు అన్న మాట కొన్ని దశాబ్దాల క్రితం ఉండేది. ఏ పరిశ్రమ పెట్టాలన్నా విశాఖ అనుకూలం అనడానికి కూడా విస్తారంగా భూములు, నీరు ఉండడవే కారణం. రెవిన్యూ రికార్డుల లెక్క ప్రకారం చూస్తే వేలాది భూములు విశాఖ నిండా ఉన్నాయని చెబుతారు. అలాంటి విశాఖలో పాతికేళ్ళ నుంచే భూములు మెల్లగా తగ్గిపోవడం మొదలయ్యాయి. విశాఖ కూడా ఆ సమయం ఉంచే అభివృద్ధిలో పరుగులు తీస్తూ సాగుతోంది. దాంతో భవిష్యత్తుని నాడే చూసిన జాగ్రత్తపరులు హిరణ్యాక్షుడి తరహాలో విశాఖ భూములను చాప చుట్టేసారు అన్న ఆరోపణలు ఉన్నాయి.విశాఖలో రాజకీయ పరిణామాలు కూడా మూడు దశాబ్దాల నుంచి మారిపోయాయి. స్థానికులు కాకుండా ఇతర ప్రాంతాల వారు రావడంతో వారికి ఉన్న ముందు(మిగతా 2లో..)



## దిశ యాప్ డౌన్‌లోడ్, వినియోగంపై దృష్టి పెట్టాలి:జగన్

అమరావతి, జూన్ 23, ప్రజాపాలన ప్రతినిధి: మహిళల భద్రతపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం అధికారులతో అత్యున్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. 'మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. దిశ యాప్‌పై పూర్తి చైతన్యం కలిగించాలి. యాప్ ఎలా వాడాలన్న దానిపై పూర్తి అవగాహన కలిగించాలి. ఇంటింటికీ వెళ్లి అక్కచెల్లెమ్మల ఫోన్లలో యాప్‌ను డౌన్‌లోడ్ చేసేలా చూడాలి. గ్రామ సచివాలయాల్లోని మహిళా పోలీసులు, వాలంటీర్లతో అక్క చెల్లెమ్మలకు అవగాహన కలిగించాలి. ముందుగా మహిళా పోలీసులకు, వలంటీర్లకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా అక్క చెల్లెమ్మలకు అవగాహన కలిగించాలి. ప్రమాదకర పరిస్థితుల్లో ఈ యాప్‌ను ఎలా ఉపయోగించాలన్న దానిపై అక్క చెల్లెమ్మలకు చెప్పాలి. దీన్ని ఒక డ్రైవ్‌గా తీసుకోవాలి. కాలేజీలు, విద్యాసంస్థల్లో కూడా విద్యార్థినులకు యాప్ వినియోగంపై అవగాహన కలిగించాలి. ఈ చర్యల వల్ల దిశ యాప్ వినియోగం పెరుగుతుంది. అక్క చెల్లెమ్మలను ఆదుకునేలా ఆ మేరకు వెనువెంటనే చర్యలు తీసుకునేలా యంత్రాంగం సిద్ధం కావాలి. దిశ పోలీస్‌స్టేషన్లు, స్థానిక పోలీస్‌స్టేషన్లు సత్వరమే స్పందించేలా వారిని సన్నద్ధం చేయాలి. పోలీస్ స్టేషన్లలో అవసరమైనన్ని పెట్రోలింగ్ వాహనాలను సమకూర్చాలి' అని తెలిపారు. ఈ సమావేశానికి హోంమంత్రి సుచరిత, డీజీపీ గౌతమ్‌సవాంగ్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**ఎలక్ట్రానిక్ క్లస్టర్స్, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుపై జగన్ చర్చ**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐటీ పాలసీపై బుధవారం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్స్, డిజిటల్ లైబ్రరీల ఏర్పాటుపై ఆయన అధికారులతో చర్చించారు. మంచి ఉద్యోగాలు (మిగతా 2లో..)

# ఢిల్లీ స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీగా కరణం మల్లీశ్వరి



శ్రీకాకుళం,జూన్ 23, ప్రజాపాలన ప్రతినిధి: ప్రముఖ వెయిట్‌లిఫ్టర్, ఒలింపిక్ పతక విజేత కరణం మల్లీశ్వరి ఢిల్లీ స్పోర్ట్స్ యూనివర్సిటీ తొలి వైస్ చాన్స్‌లర్‌గా నియమితులయ్యారు. ఢిల్లీ స్పోర్ట్స్ యూనివర్సిటీ చాన్స్‌లర్ అయిన లెఫ్టినెంట్ గవర్నర్ ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టు అధికారిక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస మండలం ఊసవానిపేటకు చెందిన మల్లీశ్వరి 2000లో జరిగిన సిడ్నీ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించారు.

అంచెలంచెలుగా..

ఆమదాలవలస మండల పరిధిలోని ఊసవానివానిపేట అనే మారుమూల గ్రామానికి చెందిన మల్లేశ్వరి అంచెలంచెలుగా ఎదిగారు. ఆమె తల్లిదండ్రులు కరణం మనోహర్, శ్యామల. మల్లేశ్వరి అక్క నరసమ్మకు జాతీయస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ మాజీ కోచ్ నీలంసెట్టి అప్పన్న శిక్షణ ఇస్తుండేవారు. అక్క విజయాలను చూసిన మల్లేశ్వరి కూడా వెయిట్‌లిఫ్టింగ్‌పై ఆసక్తి పెంచుకున్నారు. తొలుత జిల్లాస్థాయి, దానికి కొనసాగింపుగా రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారు. అనంతరం జాతీయ స్థాయిలో పతకాల పంట పండించారు.

లింపియన్‌గా..

2000లో సిడ్నీలో జరిగిన ఒలింపిక్స్‌లో మల్లేశ్వరి 69 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించి విశ్వవ్యాప్తంగా సిక్కోలు ఖ్యాతిని వ్యాపింపజేశారు. ఈ పోటీ ల్లో 110 కేజీల స్నాచ్, 130 కేజీల క్లీన్ అండ్ జర్క్ ద్వారా మొత్తం 240 కేజీల బరువు ఎత్తి (మిగతా 2లో..)

## ఏపీకి 400 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను అందించిన అమెరికా



అమరావతి,జూన్ 23, ప్రజాపాలన ప్రతినిధి: అగ్రరాజ్యం అమెరికా ఆంధ్రప్రదేశ్‌కి 400 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను అందించింది. అమెరికా – భారత్ వ్యూహాత్మక భాగస్వామ్యం కింద వీటిని అందజేశారు. ఏపీకి ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు అందజేసినందుకు గాను ఏపీ కోవిడ్ కమాండ్ కంట్రోల్ స్పెషల్ ఆఫీసర్ డా. శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఢిల్లీలోని ఏపీభవన్ రెసిడెంట్ కమిషనర్ వీటికి కస్టమ్స్ క్లియరెన్స్ ఇచ్చారు. వీటిలో తూర్పుగోదావరి జిల్లాకు 200, పశ్చిమ గోదావరికి 100, కృష్ణా, శ్రీకాకుళం జిల్లాలకు 50 చొప్పున తరలించారు.

## జూలై చివరిలో.. పరీక్షలు నిర్వహిస్తాం

అమరావతి,జూన్ 23, ప్రజాపాలన ప్రతినిధి: జూలై చివరిలో పరీక్షలు నిర్వహించనున్నట్లు సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పేర్కొంది. పరీక్షల నిర్వహణపై సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం అఫిడవిట్ వేసింది. సుప్రీంకోర్టులో ఏపీ పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి అఫిడవిట్ దాఖలు చేసారు. కరోనా కేసులు తగ్గుతుందన్నందున పరీక్షలను నిర్వహిస్తామని సుప్రీంకోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఈ సందర్భంగా జూలై చివరిలో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఏపీ ప్రభుత్వం పేర్కొంది.




## జగన్ ప్రభుత్వంపై ఆనందయ్య సీరియస్



ఒంగోలు,జూన్ 23, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా నివారణ కోసం తయారు చేస్తున్న మందు పంపిణీకి ప్రభుత్వం సహకరించకపోవడం బాధాకరమని ఆనందయ్య అన్నారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మందు పంపిణీ కోసం ప్రభుత్వానికి లేఖ రాశానని, ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని అన్నారు. సరైన సామాగ్రి లేక మందు తయారీ విషయంలో వెనుకబడ్డానని ఆనందయ్య చెప్పారు. అయినా ప్రతి జిల్లాలో దాతల సహకారంతో ప్రజలకు మందు అందజేస్తున్నామని చెప్పారు. పార్టీలతో సంబంధం లేకుండా అడిగినవారందరికీ మందు అందిస్తున్నట్లు తెలిపారు. అయితే బడ్డి బంకుల్లో తన మందు అమ్ముతున్నారంటే.. అది ప్రభుత్వ లోపమని, అటువంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆనందయ్య కోరారు. కరోనా బాధితులు ఎంతమంది ఉన్నా అందరికీ ఉచితంగా మందు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆనందయ్య స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ప్రజా ప్రతినిధుల ద్వారా మందు అందజేస్తున్నామని చెప్పారు. (మిగతా 2లో..)

PAY BACK TO SOCIETY SNEHA CLUB
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS
గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# అగ్రికల్చర్ ఎడ్వైజరీ బోర్డు సమావేశం..పాల్గొన్న మంత్రి కొడాలి నాని




గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 23: తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా రైతులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. విజయవాడలోని రైతు శిక్షణ కేంద్రంలో జరిగిన జిల్లా అగ్రికల్చర్ ఎడ్వైజరీ బోర్డు సమావేశంలో మంత్రి కొడాలి నాని మాట్లాడారు. వారం రోజుల్లో వ్యవసాయ పనులు ప్రారంభం కానున్నాయని చెప్పారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో అందిస్తామన్నారు. అవసరమైన సాగునీటిని కూడా విడుదల చేస్తామని చెప్పారు. గతంలో ఎదురైన లోటుపాట్లను దృష్టిలో పెట్టుకుని వాటిని సరిదిద్దుకుంటామన్నారు. రైతు ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఖరీఫ్ సీజన్లో ఏ ఏ ప్రాంతాల్లో ఎటువంటి పంటలను వేయాలో ముందుగానే రైతులకు తెలియజేస్తామన్నారు. రైతులు పండించే పంటలకు రైతుభరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసి గిట్టుబాటు ధరలను అందేలా చూస్తామని మంత్రి కొడాలి నాని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాష్ట్ర రవాణా, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని), ఎమ్మెల్యేలు కొలుసు పార్ధసారధి, జోగి రమేష్, వసంత కృష్ణప్రసాద్, కే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్, మొండితోక జగన్మోహనరావు, మల్లాది విష్ణు, మేకా వెంకట ప్రతాప అప్పారావు, జిల్లా కలెక్టర్ జే నివాస్, జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ కే మాధవీలత, అసిస్టెంట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కారంపూడి వడ్డెర కాలనీలో 104 క్యాంప్




కారంపూడి, జూన్ 23, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని వడ్డెర కాలని లో డాక్టర్ పురం రాఘవ పర్యవేక్షణలో టిబి మరియు ఇతర సంక్రమిత వ్యాధులు గురించి వివరించడం జరిగింది కరోనా వ్యాక్సిన్ యొక్క ప్రాముఖ్యత గురించి ప్రజలకు వ్యాక్సిన్ వేయించుకోవడం లో అవగాహన కల్పించడం ప్రజలకు మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ మరియు %షిశీజఱం% 19 వంటి ఇతర వైరల్ జ్వరాల గురించి అవగాహన కల్పించడం జరిగింది బిపి షుగర్ ఈ సి జీ పరీక్షలు వందకు పైగా ఈ క్యాంప్ లో నిర్వహించడం జరిగింది అలాగే 128 మంది రోగులకు మందులు పంపిణీ చేయడం జరిగింది గర్భవతులు మరియు బాలింతలను పరీక్షించి వారి ఆరోగ్యం గురించి బాలింతలకు వారి పిల్లలకు టీకాలు సరైన సమయానికి వేయించుకోవాలని వాటి వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించడం జరిగింది ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు వ్యాక్సిన్ వేయించుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు గురించి తెలిపారు నడవలేని స్థితిలో ఉండే రోగులు వికలాంగులకు వారికి ఇంటికి వెళ్లి స్వయంగా పరీక్షించి మందులు ఇవ్వడం జరిగింది. ఈ క్యాంపు డాక్టర్ పురం.రాఘవ,డి ఈ ఓ బి.నర్సిరెడ్డి, డ్రైవర్ ఎం శివ సుధాకర్ రెడ్డి, మేనేజింగ్ స్టాప్ ఈశ్వర్ రావు, విజయ్ ఎం పి హెచ్ ఎస్ జయబాబు,టీబీ సూపర్వైజర్ షేక్ రేష్మ ,ఏఎన్ఎం ఈశ్వరి ,అనూష ఆశాలు రాదాదేవి లక్ష్మీదేవి,అనసూయమ్మ పాల్గొన్నారు.

## థర్డ్ వేవ్ పట్ల జాగ్రత్త లు అవసరం



బంటుమిల్లి (ప్రజా పాలన ప్రతినిధి )జూన్ 23 %షిశీజఱం% 19 థర్డ్ వే పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి స్పెషల్ ఆఫీసర్ కె ఎస్ వి ప్రసాద్ అన్నారు మొ ల పర్రు సచివాలయంలో కార్యదర్శి వల్ల భూ మధుసూదన్ రావు అధ్యక్షతన సచివాలయ సిబ్బందికి గ్రామస్తులకు వైద్య సిబ్బంది వాలెంటర్ లకు ఎవరె నెస్ ప్రోగ్రాం నిర్వహించారు ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ థర్డ్ వే ముంచుకొస్తున్న తరుణంలో అందరూ కరోనా నిబంధనలు పాటించాలన్నారు దీనికి సంబంధించి సచివాలయం కో ఐసోలేషన్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయా సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేశారు దీంతోపాటు వాలెంటర్ ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించి వచ్చిన ఫీవర్ కేసులను కార్యదర్శి ద్వారా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కి నివేదికలు అందించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు ప్రతి ఆదివారం కోవే డు వ్యాక్సిన్ అందరికీ ఆయా గ్రామాల్లో వైద్య సిబ్బంది మీ గ్రామాలకు వస్తారని అందరూ ఈ వ్యాక్సిన్ను తప్పక వేయించుకోవాలని ప్రసాద్ తెలిపారు ఈ కార్యక్రమంలో బొడ్డు నాగరాజు ఓ డి మీ చిన్నారి బాబు గౌరిశెట్టి వెంకటరామయ్య నాని వాలెంటర్లు సచివాలయ సిబ్బంది ఆరోగ్య ఆశ తదితరులు పాల్గొన్నారు

## అమేజాన్ ప్రైమ్ విస్తృత శ్రేణి ప్రయోజనాల కొనసాగింపు

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : తమ సభ్యులకు షాపింగ్, వినోదపు ప్రయోజనాలు యొక్క సాటిలేని కలయికని అమేజాన్ ప్రైమ్ అందిస్తోంది. ఈ ఊహించని పరిస్థితులలో, కోవిడ్-19 ప్రతీ ఒక్కరి సాధారణ జీవితం పై ప్రభావం చూపించింది కానీ అమేజాన్ కస్టమర్లకు విశ్వశనీయతను అందించడంపై కొనసాగుతూ ఉద్యోగుల భద్రతని నిర్ధారిస్తోంది. ప్రైమ్ సభ్యులు తమ రోజూవారీ జీవితాలకు సౌలభ్యం మరియు సౌకర్యాన్ని చేర్చరడానికి వివిధ ప్రయోజనాలు కోసం కార్యక్రమాన్ని అనుసరిస్తున్నారని అమేజాన్ ఇండియా అందచేసిన అంశాలు సూచిస్తున్నాయి. విజయవాడతో పాటు, గుంటూర్, చిత్తూర్, కర్నూల్ మరియు నెల్లూరు వంటి చిన్న పట్టణాలకు చెందిన సభ్యులు అమేజాన్ ప్రైమ్ తో షాపింగ్, వినోదపు ప్రయోజనాల్ని ఆనందిస్తున్నారు. ప్రాంతంలోని అమేజాన్ ప్రైమ్ సభ్యులు కోసం ప్రసిద్ధి చెందిన ఉత్పత్తుల తరగతులలో అప్పారెల్స్, సౌందర్య సామగ్రిలు, హోం అండ్ కిచెన్ ఉత్పత్తులు, వైర్ లెస్ ఉత్పత్తులు మరియు యాక్ససరీస్, కిరాణా సరుకులు వంటివి ఎన్నో ఉన్నాయి.

## వైయస్సార్ చేయూత చెక్కును అందించిన ఎమ్మెల్యే. యన్. శంకర్రావు



బెల్లంకొండ/ క్రోసూరు (ప్రజా పాలన) మహిళలు కష్టాన్ని నమ్ముకున్న బాధ్యతాయుతమైన వ్యక్తులు కుటుంబాలకు రథసారథులు వీరి చేతిలో డబ్బు పెడితే ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు ఎంతోగానో ఉపయోగపడుతుందన్న ఆలోచనతోనే వైఎస్సార్ చేయూత పథకాన్ని అమలు చేస్తున్నామని పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరి శంకర్రావు తెలిపారు. బుధవారం క్రోసూరు వ్యవసాయ మార్కెట్ యార్డు నందు నిర్వహించిన రెండోవ విడత “వైయస్ఆర్ చేయూత” కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులైన 45 నుండి 60 ఏళ్ల మధ్య వయసు గల పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అక్కచెల్లెమ్మలకు చెక్కును పంపిణీ చేసిన పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నంబూరు శంకరరావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ ఈ కరోనా కష్ట కాలంలో కూడా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వరుసగా రెండో ఏడాది “వైయస్ఆర్ చేయూత” పథకం ద్వారా రాష్ట్రంలో 23,14,342 మంది అక్కచెల్లెమ్మలకు రూ. 18,750 చొప్పున రూ. 4,339.39 కోట్ల ఆర్థిక సాయాన్ని అందించడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. జగనన్న పాదయాత్ర లో ప్రజలకు ఏమి హామీలిచ్చారో అవన్నీ అక్షరాలా పాటిస్తున్నారని, సంక్షేమ పథకాలకు ఒక క్యాలెండర్ రూపొందించి ప్రణాళిక ప్రకారం అమలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నారని తెలిపారు చెప్పింది చెప్పినట్టు చేయడం ఈ దేశంలో ఒక్క మన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారికే చెల్లిందని కితాబునిచ్చారు. అదే విధంగా పెదకూరపాడు నియోజకవర్గంలో ఈ ఏడాది వైయస్ఆర్ చేయూత పథకం లబ్ధిదారులు 12,805 మందికి ఉండగా రూ. 24.01 కోట్లు లబ్ధి పొందినట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా అందజేసే డబ్బులను ఉపయోగించుకోవడంలో మహిళలకు పూర్తి స్వేచ్ఛనిస్తూనే వారి జీవనోపాధి మార్గాలను మెరుగుపరుచుకునేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందజేస్తోందని ఈ ఆర్థిక సహాయంతో మహిళలు కిరాణా షాపులతోపాటు గేదెలు, ఆవులు, మేకలు లాంటి జీవనోపాధి మార్గాలను ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకుల ద్వారా రుణం పొందేందుకు ఈ ప్రభుత్వం తోడ్పాటు అందజేస్తోందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు మరియు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

## ఆరోగ్యకరమైన జీవనానికి నాంది “యోగ”-శిఖా సాంసన్



బెల్లంకొండ: (ప్రజా పాలన) యోగ జీవితంలో ఒక భాగంగా చేసుకోవడం క్రమం తప్పకుండా యోగా సాధన ద్వారా ఆరోగ్యకరమైన జీవనానికి ఉపయోగపడుతుందని బెల్లంకొండ మండల ఆరోగ్య విస్తరణ అధికారి శిఖాశాంసన్ తెలిపారు బుధవారం ఆయన బెల్లంకొండ గ్రామ ఆరోగ్య ఉప కేంద్రం లో జరిగిన వ్యాధినిరోధక టీకా కార్యక్రమంలో పాల్గొని యోగాపై వ్యాధి నిరోధక టీకాల ఆవశ్యకతపై వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు క్రమం తప్పకుండా యోగా సాధన చేయడం వల్ల మంచి ఆరోగ్యాన్ని పొందుచున్నారు ఏకాగ్రత మానసిక ప్రశాంతత వ్యక్తిత్వ వికాసానికి యోగా ఎంతోగానో దోహదపడుతుందన్నారు వర్షాకాలంలో దోమల ద్వారా నీటి కలుషిత ద్వారా వచ్చే వ్యాధులైన డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా మెదడువాపు బోదకాలు టైఫాయిడ్ అతిసార వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు తట్టు కోరింత దగ్గు మెదడువాపు పోలియో ధనుర్వాతం బారిన పడకుండా ముందు జాగ్రత్తగా వ్యాధి నిరోధక టీకాలు చిన్నారులకు గర్భిణీ స్త్రీలకు వేయించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు నాగమణి. మధులత. ఆశాలు ఫాతిమున్నిసా. కామేశ్వరి. మేరీ. ప్రమీల. తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కలెక్టర్ జె నివాస్‌కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్లజూన్23ప్రజాపాలన:జిల్లా కలెక్టర్ గా బాధ్య తలు స్వీకరించిన తరువాత మొదటిసారి నందిగామ నియోజకవర్గానికి విచ్చేసిన కలెక్టర్ జె నివాస్,కిశాసన సభ్యుడు మొండితోక జగన్ మోహన్ రావు పుష్పగు చ్ఛం అందజేసి ,ఆత్మీయ స్వాగతంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ కాకుళం జిల్లా కలెక్టర్ గాపనిచేసిన జె.నివాస్ శ్రీకాకు ళం జిల్లాలో కరోనా కట్టడిలోను మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులోను ఉత్తమ పనితీరు కన బర్చి మంచి అడ్మినిస్ట్రేటర్ గా పేరు తెచ్చుకున్నఆయ న ఇప్పుడు కృష్ణా జిల్లా కలెక్టర్ గా విచ్చేయడం ఆనం దంగా ఉందని తెలిపారు ,కృష్ణా జిల్లాలోనూ మంచి పే రు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షి స్తున్నానని తెలిపారు. అనంతరం పట్టణంలోని తహ సిల్దార్ కార్యాలయంలో మండలంలో ఫీవర్ సర్వే పై శాసనసభ్యుడు, జిల్లా కలెక్టర్ జె నివాస్ అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలోఎమ్మెల్యే డా”జగన్ మోహన్ రావు మాట్లాడు తూ కరోనా కట్టడికి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ,అందులో భాగంగానే ప్రతి ఇంటికి వెళ్లి వాలంటీర్లు లేదా ఆశా వర్కర్లతో ఫీవర్ సర్వే ని ర్వహించడం ,వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయడం ,ప్రతిరోజు టెస్టులు నిర్వహించడం వంటి కా ర్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహిస్తున్నారని ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సెకండ్ వేవ్ ను కూడా సమర్థవంతంగా ఎ దుర్కొని నిలబడటానికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి నిరంతరం ప్రత్యేక పర్యవేక్షణ చేశార న్నారు. అధికారులందరూ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పనిచేయాలని ,ఫీవర్ సర్వే లో ఎవరైనా ని ర్లక్ష్యంగా వ్యవహరించిన ఉపేక్షించేది లేదని ,ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆలోచనలకు అ నుగుణంగా ముందుకు నడవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ,ఎంపీడీవో మరియు అధికా రులు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కోవిడ్ హెల్ప్ లైన్ ను ప్రారంభించిన అపోలో టైర్స్, అశోక్ లేలాండ్

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : అపోలో టైర్స్, అశోక్ లేలాండ్ సంయుక్తంగా ట్రకింగ్ కమ్యూనిటీ కోసం కోవిడ్ హెల్ప్ లైన్ ‘సార్థి’ని ప్రారంభించాయి. ఈ హెల్ప్ లైన్ ద్వారా ట్రక్ డ్రైవర్లు, హెల్పర్లు, వారి కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకున్నారు. కోవిడ్ కన్సల్టేషన్, టీకా మార్గనిర్దేశకం, కోవిడేతర కన్సల్టేషన్ ను సైతం ఇది అందిస్తుంది. దేశ వ్యాప్తంగా ఆరంభించిన ఈ హెల్త్ లైన్ తమిళ, తెలుగు, మరాఠీ, అస్సామీ, హిందీ భాషలలో ప్రస్తుతానికి లభ్యమవుతుంది. ఈ హెల్ప్ లైన్ సేవలకు సాంకేతిక భాగస్వామిగా టెలిరాడ్ ఫౌండేషన్ వ్యవహరిస్తుంది. ఈ సేవలను పొందడానికి, ట్రాకింగ్ కమ్యూనిటీ సభ్యులు 70281 05833 నెంబర్ కు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ సోమవారం నుంచి శనివారం వరకూ కాల్ చేయవచ్చు.

## అడ్డూ, అదుపు లేకుండా విశాఖలో భూదందా

(మొదటి పేజీ తరువాయి)

చూపుతో పాటు, వ్యాపార ఆలోచనలు కలగలిపి విశాఖ భూములకు రెక్కలు వచ్చేలా చేశాయని చెబుతారు. ఇక గత రెండు దశాబ్దాలుగా చూసుకుంటే విశాఖ జిల్లాలో భూ కబ్జాలకు గురి కాని ప్రాంతం లేదనే చెబుతారు. దీని మీద వారూ వీరూ అన్న తేడా లేకుండా ఎవరికి పలుకుబడి ఉంటే వారే పెత్తందార్లు అయిపోయారు అన్నది కూడా ఉంది. దాంతో విశాఖలో ప్రభుత్వ భూములన్నీ కూడా హాంఫట్ అన్నట్లుగా మాయం అయిపోయాయి. ఇక తెలుగుదేశం గత అయిదేళ్ల పాలనలో విశాఖలో పెద్ద ఎత్తున భూ దందా సాగిందన్న ఆరోపణలు ఉన్నాయి. సాక్షాత్తూ చంద్రబాబు మంత్రివర్గ సహచరుడు అయ్యన్నపాత్రుడే విశాఖలో పెద్ద ఎత్తున భూములు కబ్జా అయ్యాయని సంచలన ఆరోపణలు చేశారు. ఇక విపక్షాలు అన్నీ కలసి ఆందోళను చేసిన మీదట చంద్రబాబు సర్కార్ సిట్ ని ఏర్పాటు చేసి దర్యాప్తు జరిపించింది. ఆ నివేదిక బయటపెట్టకుండానే బాబు గద్దె దిగారు, ఇపుడు వైసీపీ సర్కార్ కొత్తగా సిట్ ని ఏర్పాటు చేసింది. దీని నివేదిక ఇంకా రాలేదు కానీ విశాఖలో ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటామని మంత్రులు అవంతి శ్రీనివాసరావు, కన్నబాబు చెబుతున్నారు. ఇక నాడు భూకబ్జా జరిగిందని ఒప్పుకున్న టీడీపీ ఇపుడు ప్లేట్ ఫిరాయించడమేంటి అని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఏది ఏమైనా విశాఖలో భూములు పెద్దల చేతిలో ఉన్నాయని మేధావులు అంటున్నారు. విశాఖ బాగుపడాలంటే ఆ భూములు వెనక్కి తీసుకురావాలని కూడా వారు కోరుతున్నారు. ఈ విషయంలో కేవలం టీడీపీ నేతలు మాత్రమే కాదు అన్ని పార్టీల వారు ఉన్నారని కూడా అంటున్నారు. మరి రాజకీయాలకు అతీతంగా భూ దందాల పైన ఆపరేషన్ చేయగల సత్తా అధికార పార్టీకి ఉందా అన్నదే పెద్ద సందేహం.

## ఢిల్లీ స్పోర్ట్స్ యూనివర్సిటీ వీసీగా కరణం మల్లీశ్వరి

(మొదటి పేజీ తరువాయి)

ఒలింపిక్స్ లో పతకం సాధించిన మొట్టమొదటి భారత మహిళగా చరిత్ర సృష్టించారు. అంతకుముందు పలు ప్ర పంచస్థాయి వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ పోటీ ల్లో మల్లేశ్వరి వరుసగా పతకాల పంట పండించారు. మొత్తం అన్నీ 54 కేజీల విభాగంలో సాధించారు. 1993లో ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో కాంస్యం, 1994లో టర్కీ రాజధాని ఇస్తాంబుల్‌లో బంగారం, 1995లో చైనాలోని గ్యాంగ్‌ఝూలో బంగారం, 1996లో చైనాలోని గ్యాంగ్ ఝూలో కాంస్య పతకాలు సాధించింది. ఆ తరువాత 1998లో బ్యాంకాక్‌లో జరిగిన ఏసియన్ గేమ్స్‌లో 63 కేజీల విభా గంలో రజతం సాధించి శభాష్ అనిపించారు. 1997 లో ఈమె సహచర వెయిట్‌లిఫ్టింగ్ క్రీడాకారుడైన రాజేష్ త్యాగిని వివాహం చేసుకున్నారు. 2004 ఒలింపిక్స్ తర్వాత తన ఆటకు ఫుల్‌స్టాప్ పెట్టారు.

ప్రస్తుతం ఈమె హర్యానాలోని యమునానగర్‌లో ఫుడ్ కార్పొరేషన్ ఇండియా చీఫ్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. అలాగే స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఏపీ (శాప్) బోర్డు డైరెక్టర్‌గా, దేశంలోని పలు స్పోర్ట్స్ కమిటీల్లో, ఇండియన్ వెయిట్‌లిఫ్టింగ్ ఫెడరేషన్‌లో కీలక సభ్యురాలిగా ఉన్నారు. తాజాగా ఢిల్లీ స్పోర్ట్స్ యూనివర్సిటీకి మొదటి వీసీగా నియామకమయ్యారు.

## దిశ యాప్ డౌన్‌లోడ్, వినియోగంపై దృష్టి పెట్టాలి:జగన్

(మొదటి పేజీ తరువాయి)

రావడమే ఐటీ పాలసీ ప్రధాన ఉద్దేశమని, హైఎండ్ స్కిల్స్ నేర్పించే కంపెనీలకు పాలసీలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గ్రామాలకు మంచి సామర్థ్యం ఉన్న ఇంటర్నెట్‌ను తీసుకెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని, ప్రతి గ్రామ పంచాయతీలో డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. డిసెంబర్‌లోపు సుమారు 4వేల గ్రామాలకు ఇంటర్నెట్ కనెక్టివిటీ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా అ్యధికారులను ఆదేశించారు. ఐటీ రంగంలో అత్యుత్తమ యూనివర్శిటీని విశాఖకు తీసుకురావాలని, అత్యాధునిక టెక్నాలజీ లెర్నింగ్‌కు ఈ వర్శిటీ డెస్టినేషన్ పాయింట్‌గా మారాలని సీఎం జగన్ ఆదేశించారు. భవిష్యత్‌లో విశాఖ నగరం ఐటీకి ప్రధాన కేంద్రంగా మారనుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తిరుపతి, అనంతపురం పట్టణాలలో కాన్సెప్ట్ సిటీలు ఏర్పాటు చేయాలని, అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేసి, అవసరమైన భూములను గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఏర్పాటయ్యే కంపెనీలకు ప్రతి ఏడాది ఇన్సెంటివ్‌లు చెల్లిస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చారు. వర్క్ ఫ్రమ్ హోమ్ కాన్సెప్ట్‌ను బలోపేతం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమావేశానికి ఐటీ, పరిశ్రమల మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ముఖ్య కార్యదర్శి జి జయలక్ష్మి, ఇంధనశాఖ కార్యదర్శి నాగులాపల్లి శ్రీకాంత్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ గిరిజా శంకర్, వైఎస్ఆర్ ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ క్లస్టర్స్(ఈఎంసీ) సీఈఓ ఎం.నందకిషోర్, తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## జగన్ ప్రభుత్వంపై ఆనందయ్య సీరియస్

(మొదటి పేజీ తరువాయి)

మొదటి నుంచి తనకు వెన్నుదన్నుగా నిలబడిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. మందు పంపిణీ పార్టీలకు అతీతంగా చేస్తున్నామని, ఏయే జిల్లాల్లో ఎన్ని పాజిటీవ్ కేసులు ఉన్నాయో ప్రజాప్రతినిధులు, అధికారులు తెలుసుకుని ఏ విధంగా చేయాలో సలహాలు, సూచనలు ఇవ్వాలని ఆనందయ్య కోరారు.

## నాగిరెడ్డి పాలెం లో 104 వైద్య సేవలు



బెల్లంకొండ: (ప్రజా పాలన) మండలంలోని నాగిరెడ్డి పాలెం గ్రామంలో 104 ద్వారా 70 మందికి వైద్య సేవలు నిర్వహించినట్లు 104 డాక్టర్ విజయ్ భార్గవ్ తెలిపారు 104 శిబిరానికి వచ్చిన రోగులను షుగర్ వ్యాధి రక్త పరీక్షలు 33 మందికి బిపి. 30 మందికి గర్భిణీ తో ఉన్న స్త్రీలను నలుగురుకి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు వారు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జ్వరం 1 %ం%2 రోజుల కంటే ఎక్కువగా ఉంటే డాక్టరును సంప్రదించాలని వారి సూచనల మేరకు మందులను వాడాలని స్వతహాగా మందులు తెచ్చుకుని వాడరాదని వారు ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో డేటా ఆపరేటర్ పూర్ణచంద్రరావు. ఫైలెట్ మరియదాసు. ఏఎన్ఎం ఆషా. ఎల్ .యం. హెచ్. పి. జ్యోతి. ఆశ వర్కర్ కోటేశ్వరమ్మ. అంజలి. తదితరులు పాల్గొన్నారు

# తెలుగు రైతు కమిటీకి అభినందనలు

**– రైతు సమస్యల పరిష్కారానికి కమిటీ సభ్యులు కృషి**



నరసరావుపేట, జూన్ 23, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట పార్లమెంట్ తెలుగు రైతు కమిటీ నూతన కార్యవర్గానికి పార్లమెంట్ టీడీపీ అధ్యక్ష మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అభినందనలు తెలిపారు. కమిటీ ప్రెసిడెంట్ గా చిలకలూరిపేటకు చెందిన మద్దూరి వీరారెడ్డి, ఉపాధ్యక్షులుగా డి. చిన్న నరసింహారావు (గురజాల), కారుమంచి శివయ్య (మాచర్ల), జనరల్ సెక్రెటరీ భాష్యం ఆంజనేయులు (పెదకూరపాడు), ఇద్దరు అఫీషియల్ స్పోక్స్ పర్సన్, ఏడు మంది ఆర్గనైజింగ్ సెక్రటరీ లు, మరో ఏడు మంది సెక్రటరీలు, ఏడు మంది కాన్స్టెన్సీ ప్రెసిడెంట్ లు, ఒక మీడియా కోఆర్డినేటర్ తో తెలుగు రైతు కమిటీ నియమిస్తూ పార్లమెంట్ అధ్యక్షుడు జీవి ఆంజనేయులు బుధవారం అధికారికంగా వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతు వ్యతిరేక పాలన సాగుతోందని, రైతు సమస్యల పరిష్కారానికి నర్సాపేట పార్లమెంట్ తెలుగు రైతు కమిటీ పనిచేయాలని సూచించారు.

లబ్దిదారుల ఎంపికలో కోత విధించి చేయూత పేరుతో జగన్ రెడ్డి మోసం చేస్తున్నాడని నర్సాపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు విమర్శించారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ 45 ఏళ్లు దాటిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు నెలకు రూ.3 వేలు ఫించన్ ఇస్తానని ఎన్నికల ముందు మాటిచ్చిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మాట తప్పి మడమ తిప్పారనీ ఎద్దేవా చేశారు. ఏటా రూ.36వేలు చొప్పున 5ఏళ్లలో ప్రతి మహిళకు రూ.1.80లక్షలు చెల్లించాల్సి ఉండగా రూ.1.05లక్షలు జగన్ రెడ్డి ఎగనామం పెట్టారని ఆరోపించారు. అర్హులైన మహిళలకు ఏటా రూ.18,750వేలు మాత్రమే ఇస్తూ 4ఏళ్లకే పథకాన్ని పరిమితం చేయడం మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేస్తాననే హామీని విస్మరించటంతో పాటు ఫించను రూ.3వేలు చేస్తానని రూ.250మాత్రమే పెంచి వితంతువులు, వృద్ధులను మోసగించారని,ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఉపప్రణాళికలో రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు. నీటిపారుదల రంగం, ప్రత్యేక హోదా అటకెక్కాయని,విపరీతంగా పన్నుల భారం మోపటంతో జగన్ రెడ్డి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. సీఎం ఇంటికి కూతవేటు దూరంలో యువతిపై అత్యాచారం జరగటం, రాష్ట్రంలో మహిళల భద్రత లేదనడానికి అద్దంపడుతోందన్నారు. శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించటంతో అత్యాచారాలు, సెటిల్మెంట్లు, ఫ్యాక్షన్ హత్యలు, గంజాయి స్మగ్లింగ్ నిత్యకృత్యమైందనీ ఆయన విమర్శించారు.

# రెండు కోట్ల తో పట్టణంలో అభివృద్ధి









నరసరావుపేట, జూన్ 23, ప్రజాపాలన ప్రతినిధి: 2 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి. బుధవారం స్టేషన్ రోడ్ లోని అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ మరియు గాంధీ పార్క్ లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పర్యవేక్షణ చేశారు.లిమరియు 25 వ వార్డు పరిధిలోని మొదట లైన్ లో ఫైర్ ఆఫీస్ పక్కన అర్బన్ హెల్త్ సెంటర్ శంకుస్థాపన చేశారు.లిఆరో వార్డు పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ నందు ఉన్న ఎలిమెంటరీ స్కూల్ దగ్గర అర్బన్ హెల్త్ సెంటర్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అధికారు, మరియు మునిసిపల్ అధికారులు, వార్డు నాయకులు పాల్గొన్నారు.

## ఇంకొల్లు సిఐ ఆదేశించారు.. ఎస్సై ప్రసాద్ ఇరగ దీసేశారు....!

- తీగ లాగితే డొంకంతా కదిలింది...!– రూ.2.15 లక్షల విలువైన చోరీ సొత్తు రికవరీ
- ప్రకాశం,గుంటూరు, రెండు జిల్లాలలో చోరీ కేసుల్లో ముగ్గురు అరెస్ట్
- అత్యంత చాకచక్యంగా, అదుపులోకి తీసుకున్న ఇంకొల్లు పోలీసులు
- ఐదు చోరీ కేసుల్లో, ముగ్గురు ముద్దాయిల్ని అరెస్టు చేసిన పోలీసులు



ఇంకొల్లు(ఒంగోలు) : తీగ లాగితే డొంక కదిలినట్లు, ఇంకొల్లు పోలీస్ స్టేషన్లో నమోదైన ఒక చోరీ కేసు దర్యాప్తులో, ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేయగా, వారు మొత్తం 5 చోరీ కేసుల్లో నిందితులుగా ఉన్న ఘటన, ఇంకొల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. దీనికి సంబంధించి, ఇంకొల్లు సిఐ సుబ్బారావు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడించారు. ఇంకొల్లు పోలీస్ స్టేషన్లో నమోదైన ఒక చోరీ కేసు దర్యాప్తులో ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేయగా, వారు మొత్తం 5 చోరీ కేసుల్లో నింది తులుగా ఉన్నట్లు సిఐ చెప్పారు. గుంటూరు జిల్లా , గురజాలకి చెందిన కామరాజు శ్రీకాంత్, పూసపాడు అడ్డరోడ్డు వద్దనున్న పెట్రోల్ బంకులో పనిచేస్తున్నాడు. అతనికి చెందిన యూనికార్న్ మోటార్ బైక్, మొబైల్ ఫోన్ పెట్రోల్ బంకు వద్ద చోరీకి గురయ్యాయి. కాగా ఇంకొల్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దీంతో తీగ లాగితే డొంక కదిలినట్లు, పర్చూరు మండలం నూతలపాడుకి చెందిన వ్యక్తి, చీరాల మండలం ఇందిరా కాలనీకి చెందిన వ్యక్తి, గుంటూరుకి చెందిన మరో వ్యక్తి కలిసి, ముగ్గురు దొంగతనాలకు పాల్పడుతున్నట్లు సిఐ తెలిపారు. దీంతో వారిని ఇంకొల్లు పోలీసులు, అత్యంత చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారణ చేసిన పోలీసులకు వారిపై పలు దొంగతనాల కేసులు కారంచేడు, గుంటూరు జిల్లా ఫిరంగిపురంతో పాటు, పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయినట్లు గుర్తించారు. వారి వద్ద నుండి రూ.2.15 లక్షల విలువైన రెండు మోటార్ బైకులు, రైతులు తమ వ్యవసాయానికి ఉపయోగించే గొర్రులు, ఒక మొబైల్ ఫోన్ ని స్వాధీనం చేసుకున్నామని సీఐ సుబ్బారావు తెలిపారు. అరెస్టు చేసిన ముద్దాయిలను పర్చూరు కోర్టులో హాజరు పరుస్తున్నట్లు చెప్పారు. ఈ కేసును ఛేదించిన ఎస్సై ప్రసాద్, హెడ్ కానిస్టేబుల్ వసంతరావు, కానిస్టేబుల్ కోటేశ్వరరావు, సుధాకర్ రావు, హోంగార్డు బాలచంద్ర, సిబ్బందిని, సిఐ అభినందించారు.



## అంగరంగ వైభవంగా మాజీసర్పంచ్ కుమారుని వివాహ వేడుక

**–వివాహమహోత్సవానికి హాజరైన మాజీఎమ్మెల్యే ఆమంచి**

చీరాల(ఒంగోలు) : మాజీసర్పంచ్ నాగేశ్వరరావు కుమారుడు పరిశుద్ధరావు – ద్వారక దంపతుల వివాహమహోత్సవం, కనులపండువగా అంగరంగ వైభవంగా జరిగింది.గవినివారిపాలెం వెదుళ్ళపల్లి రోడ్‌లోని చర్చిలో జరిగిన వివాహమహోత్సవానికి, చీరాల వైఎస్సార్సీపీ ఇంఛార్జి, మాజీఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు.పలువురు వైసిపినేతలు, కార్యకర్తలు కూడా హాజరయ్యారు. ఆయారంగాల పలువురు ప్రముఖులు, ఆయా రాజకీయపార్టీల నాయకులు, ఆయాశాఖల అధికారులు, తదితరులు పెద్దసంఖ్యలో, కోవిడ్ నిబంధనలు పాటిస్తూ పాల్గొన్నారు.

## పెండింగు సమస్యల పరిష్కారం కోరుతూ, మునిసిపల్ కార్మికుల ధర్నా

చీరాల(ఒంగోలు) : మునిసిపల్ కార్మికుల పెండింగు సమస్యల పరిష్కారం కోరుతూ, బుదవారం చీరాల మున్సిపల్ ఆఫీస్ వద్ద సీఐటీయూ, ఏఐటీయూసీల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది.ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి పలువురు నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మునిసిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తాము అని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక, ఇచ్చిన హామీ విస్మరించారు అని, ఆప్కాస్ పేరుతో కార్మికులు పొందే, అనేక సంక్షేమ పథకాలు నుండి దూరం చేశారన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ కార్మికుల ఖాతాల నుండి కట్ అవుతున్నా, వారి పేరుతో జమ కావడం లేదు అని అన్నారు. రిటైర్ అయిన కార్మికుల స్థానాల్లో, వారి వారసులకు పని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎమ్.వసంతరావు, ఎన్. బాబురావు, కె.రామారావు, ఎన్.రాజు, ఎమ్, శంకర్, ఏఐటీయూసీ నాయకులు ఏ. బాబూరావు, బి.సాంయేల్, ఎమ్.వెంకట్రావు, కోటి దాసు, తదితరులు పాల్గొన్నారు.



## పార్లమెంటు సభ్యుడు చైర్మన్ గా జిల్లా రహదారి భద్రతా కమిటీ వెంటనే వేయాలి-రోడ్డు సేఫ్టీ యన్.జి.ఓ



గుంటూరు, జూన్ 23, ప్రజాపాలన ప్రతినిధి: భారత ప్రభుత్వం మినిస్టిరి ఆఫ్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ మరియూ హైవే వారు దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల పై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారి నేతృత్వంలో దేశంలో నూతన హైవే ల నిర్మాణం వేగంగా జరుగుతున్న నేపద్యంలో, రహదారినిర్మాణం తో పాటు రహదారి భద్రత కి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కొన్ని మార్పులు చేసారు. మోటారు వాహనాల చట్టం 1989 ప్రకారం ప్రతి ఒక్క జిల్లాలో జిల్లా కలెక్టర్ అధ్యక్షుడు గా జిల్లా రహదారి భద్రతా కమిటీ పనిచేస్తుంది, ఐతే జిల్లా రహదారి భద్రతా కమిటీ కి పార్లమెంట్ సభ్యుడు చైర్మన్ గా ఉండాలి అని పేర్కొన్ననేపద్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నూతన కమిటీ పార్లమెంటు సభ్యుడు అధ్యక్షుడిగా వేయాలి అని జి. ఓ జారీ చేశారు. ఐతే ఆ యొక్క జి. ఓ ప్రకారమే ఈ నెల చివరి లోపు నూతన కమీటీ ఏర్పాటు మరియూ సమావేశం జరగవలసిన ఉన్న నేపథ్యంలో, ప్రజల్లో రోడ్డు భద్రత పై అవగాహన కలిపించే రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ పార్లమెంటు సభ్యుడు చైర్మన్ గా జిల్లా రహదారి భద్రతా కమిటీ వెంటనే వేయాలి ముఖ్యమంత్రి కార్యాలయం కి మెయిల్ పంపడం జరిగింది అని ఆ సంస్థ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన గుంటూరు జిల్లా పరిధిలోని పేరెచెర్ల నుండి కొండమోడు వరకు, నడికూడి నుండి మాచర్ల వరకు రహదారి విస్తరణ కోసం భారత ప్రభుత్వం మోర్త్ చెపట్టింది అని ఈ రహదారి చాలా అవసరం అని పేర్కొంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీ కృష్ణ దేవరాయలు కి మా యన్. జి. ఓ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.

## టీడీపీ నాయకులు బత్తుల సుబ్బారావు మృతి

నరసరావుపేట, జూన్ 23, ప్రజాపాలన ప్రతినిధి: లితెలుగుదేశం పార్టీ నాయకులు,బత్తుల సుబ్బారావు గారు బుధవారం మృతి చెందారు.ఆయన



తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు అందించారు. నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్–ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు సుబ్బారావు గారి పార్థివ దేహం పై పూలమాలలు వేసి, తెలుగుదేశం జెండా కప్పి ఘన నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నరసరావుపేట మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి విశ్వేశ్వరరావు,సంగం డైరీ మాజీ డైరెక్టర్ మక్కెన ఆంజనేయులు, వార్డ్ మాజీ కౌన్సిలర్ రావెల లక్ష్మీ నారాయణ,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఇమిడిశెట్టి కాశయ్య, కొల్లి బ్రహ్మయ్య,పార్లమెంట్ అధికార ప్రతినిధి చల్లా సుబ్బారావు,హుస్సేన్, మరియు టిడిపి శ్రేణులు నివాళులర్పించారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



చీరాల(ఒంగోలు) : భారతీయ జనతా పార్టీ (భారతీయ జన సంఘ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాజనీతిజ్ఞుడు, భరతమాత ముద్దుబిడ్డ అయిన, స్వర్గీయ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు, స్థానిక బిజెపి కార్యాలయంలో, ఘనంగా నిర్వహించారు. బిజెపి చీరాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో, శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. పార్టీ వ్యవస్థాపనకు, భారతీయ జనసంఘ్ బలోపేతానికి, శ్యాంప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలను, ఈ సందర్భంగా బిజెపి నాయకులు ప్రస్తావించారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు శంకర్ శెట్టి నాగేశ్వరరావు, మాజీ పట్టణ అధ్యక్షుడు అరవపల్లి కుమార్, గుండపు రాజేంద్ర, మువ్వల శ్రీ రామచంద్రరావు, మేడికొండ భరణిరావు, పింజల లలితానంద ప్రసాద్, దామర్ల హరి, నెల్లూరి బలరాంసింగ్, పోలిశెట్టి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజాపాలన

## సంపాదకీయం

గురువారం 24, జూన్ 2021

# మొత్తంగా కృష్ణాజలాలకే ఎసరు !

సాగునీటి రంగంలో తాను అనుసరిస్తున్న విధానాల ఫలితంగా గోడ దెబ్బ చెంప దెబ్బ అంటే ఏమిటో తెలిసి వస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లే ఉంది. కేంద్ర ప్రభుత్వం తోక కోసి సున్నం పెడుతున్నా గట్టిగా అడగ లేకున్నది. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి ప్రత్యక్ష పోరాటానికి సవాలు విసిరినా రాష్ట్ర ప్రయోజనాలు కాపాడేందుకు తదనుగుణమైన చర్యలు ఏమీ కనించడం లేదు. ఈ అంశంలో కేసీఆర్ ద్విముఖ పోరాటానికి తెర లేపారు. వాస్తవం చెప్పాలంటే కేసీఆర్ ఈ పాటికే వ్యూహాత్మకంగా పైచేయి సంపాదించారు. ఒకవైపు అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం సెక్షన్ 3 మేరకు కృష్ణ జలాల పంపిణీకి కొత్త ట్రిబ్యునలును గాని లేదా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునలుకు బాధ్యత అప్పగించేందుకు కేంద్ర జల వనరుల శాఖ మంత్రి షెకావత్ వద్ద మాట తీసుకున్నారు. ఇదే జరిగితే బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన 512 టియంసిలు భవిష్యత్తు గాలిలో దీపమే. మరో వేపు ఆంధ్ర ప్రదేశ్?తో బస్తీమే సవాల్ అంటూ పలు కొత్త ప్రాజెక్టులు ప్రకటించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అటు కేంద్ర ప్రభుత్వంతోనూ ఇటు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోను మెతక వైఖరి అవలంబిస్తూ సాగునీటి రంగంలో రాష్ట్ర ప్రయోజనాలను బలి పెడుతున్నారు. గత ఏడాది అక్టోబరులో అపెక్స్ కౌన్సిలు సమావేశం జరిగింది. ఈ సందర్భంలో సుప్రీంకోర్టులో ఉన్న కేసు వెనక్కి తీసుకుంటే 1956 అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం సెక్షన్ 3 మేరకు కృష్ణ నదీ జలాల పంపిణీని బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునలుకు నివేదించుతానని కేంద్ర జల శక్తి శాఖ మంత్రి షెకావత్ తెలంగాణ ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. ఆ మేరకు తెలంగాణ సుప్రీంకోర్టులో ఉన్న కేసును ఉపసంహారించుకొని కొత్తగా ట్రిబ్యునల్?గాని బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్?కు గాని అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం సెక్షన్ 3 మేరకు నివేదించమని కోరింది. అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో జగన్మోహన్ రెడ్డి ఈ ప్రతిపాదనను ఎందుకు అంగీకరించారు? అంతేకాదు రాష్ట్ర విభజన చట్టం 11వ షెడ్యూలులో లేని అన్ని ప్రాజెక్టులు కొత్తవిగా భావింపబడుతున్నాయి. 11 షెడ్యూలులో లేకున్నా తెలంగాణ నిర్మిస్తున్న పాలమూరు రంగారెడ్డి దిండి తదితర ప్రాజెక్టుల గురించి ఏపీ ముఖ్యమంత్రి సమావేశంలో గట్టిగా ఎందుకు నిలదీయ లేదు? పైగా కేంద్ర జల సంఘం వద్ద సాంకేతిక అనుమతులు లేని అన్ని ప్రాజెక్టులు కొత్తవి అని కేంద్ర మంత్రి నిర్వచనం ఇస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆమోదించడంతో ఏపీ పలు పాత ప్రాజెక్టులకు సమస్యలు వచ్చిపడ్డాయి. అపెక్స్ కౌన్సిల్ సమావేశం సమస్యలను పరిష్కరించకపోగా కొత్త సమస్యలను తెర మీదకు తెచ్చింది. ఒక్క పోతురెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణ పనుల విషయంలో మౌనం పాటించినందున ఇప్పుడు గోడ దెబ్బ చెంప దెబ్బ తినవలసి వస్తోంది. వాస్తవంలో ఏపీ, తెలంగాణల మధ్య కృష్ణ జలాల కేటాయింపులపై వివాదం లేదు. చట్టబద్ధత గల బచావత్ ట్రిబ్యునల్ తీర్పు అమలులో ఉంది. ఎవరి వాటా ఎంతో బచావత్ ట్రిబ్యునల్ తీర్పులో స్పష్టంగా ఉంది. సుప్రీంకోర్టు విధించిన స్టే మేరకు అమలులోలేని బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ అవార్డులోనూ స్పష్టంగా ఉంది. బచావత్ ట్రిబ్యునల్ విచారణ సందర్భంగా తెలంగాణ ప్రాంతం తరపున సరైన వాదన వినిపించ లేదనేది తెలంగాణ ఫిర్యాదు. ఇందుకు న్యాయపరంగా ఎలాంటి ఆధారం లేదు. ముఖ్యమంత్రి కేసీఆర్ అడగడం కేంద్రమంత్రి సరే అనడం మన ముఖ్యమంత్రి మౌనం దాల్చడంతో నేడు అసలుకే మోసం వస్తోంది. సాగునీటి ప్రాజెక్టుల నీటి పంపిణీలో ఉన్న సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కూడా బచావత్ ట్రిబ్యునల్ తీర్పు జోలికి వెళ్లలేదు. ఒక దఫా కేటాయింపులు జరిగి అవి ''వినియోగంలో'' ఉంటే ఎట్టి పరిస్థితుల్లోనూ మార్పు చేసే అవకాశం లేదు. బచావత్ ట్రిబ్యునల్ తీర్పులో అన్యాయం జరిగిందని ఇప్పుడు తెలంగాణ గోల చేస్తుంటే దాన్ని కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి ఎలా తీసుకొంటుంది? కేంద్రం కూడా బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు అమలులోనికి రాకున్నా దానికి అనుగుణంగా ఒకవైపు కర్ణాటకకు పగ్గాలు వదలిపెట్టి మరోవైపు ఆంధ్ర ప్రదేశ్ గొంతు కోస్తూ తెలంగాణకు అనుకూలంగా వ్యవహరించబోతోంది. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ఆర్డీయస్ కేటాయించిన నాలుగు టిఎంసిల వినియోగానికి కాలువ తవ్వతుండగా ఇప్పుడు కేసీఆర్ గోల చేస్తున్నారు. 11వ షెడ్యూలులో లేని ప్రాజెక్టులను తెలంగాణ చకా చకా నిర్మిచుకుపోతుంటే పోతురెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ విస్తరణ పనులపై తెలంగాణ కోర్టులను ఆశ్రయించినట్లు ఏపీ ప్రభుత్వం ఎందుకు కోర్టులకెక్కడం లేదు? రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రెండు రాష్ట్రాల మధ్య పంపకం జరగని నీళ్లు ఉన్నా లేదా నీటి ఎద్దడి ఉన్నా ఈ సందర్భాల్లో ప్రొటొకాల్ ఏమిటో నిర్ణయించే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 మేరకు బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌కు బాధ్యతను అప్పగించింది. వాస్తవం ఇదైతే 1956 అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం సెక్షన్ 3 మేరకు తిరిగి బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్‌కు కేంద్రం ఎందుకు నివేదిస్తోంది? అపెక్స్ కౌన్సిల్ సమావేశంలోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ప్రతిపాదనను ఎందుకు అడ్డుకోలేదు? ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్?కు నివేదిస్తే బచావత్ ట్రిబ్యునల్ తీర్పు మేరకు ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్?లో "వినియోగం"లో ఉన్న నీటి కేటాయింపులు పక్కనపెట్టే అవకాశం ఉంది. తిరిగి మొత్తంగా కృష్ణ జలాలను రెండు రాష్ట్రాల మధ్య పంపిణీ చేసేందుకు ట్రిబ్యునల్?కు అధికారం దఖలు పడుతుంది. దీనివల్ల ఇప్పుడు ఉన్న కేటాయింపులు మారిపోవచ్చు. ప్రధానంగా బచావత్ ట్రిబ్యునల్ రాయలసీమకు చేసిన కేటాయింపుల్లో భారీ కోత పడవచ్చు. ఎందుకంటే ఆంధ్ర ప్రదేశ్ కృష్ణ బేసిన్ నుంచి ఇతర బేసిన్ (పెన్నా)లకు నీరు తరలించుతోందనేది తెలంగాణ ప్రధానమైన ఫిర్యాదు. సహజ న్యాయ సూత్రాల ప్రకారం తెలంగాణ డిమాండ్ సమంజసం కాదు. ఉమ్మడి రాష్ట్రంలో బచావత్ ట్రిబ్యునల్ 1969లో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులు, అప్పటి అవసరాలు దృష్టిలో పెట్టుకుని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాకుండా బేసిన్?లో వున్న మూడు రాష్ట్రాల మధ్య నీటి పంపకం చేసింది. ఒకవేళ తిరిగి పంపిణీ జరిగినా అన్ని రాష్ట్రాల మధ్య జరగాలి. అందుకూ ఈ పాటికే కేంద్రం గండికొట్టింది. అంతే కాదు, బచావత్ ట్రిబ్యునల్ కూడా తన ఫైనల్ తీర్పు చాప్టర్ 7 క్లాజు 14లో 2000 సంవత్సరం మే 31 తర్వాత నియమింపబడే కొత్త ట్రిబ్యునల్ రివ్యూ లేక రివిజన్ చేసే సమయంలో ఏ రాష్ట్రానికైనా తాము కేటాయించిన నీటికి లోబడి అట్టి నీరు ''వినియోగంలో'' ఉంటే మార్పు చేయకూడదని స్పష్టంగా పేర్కొన్నది. ఆంధ్ర ప్రదేశ్?కు చెంది బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన నీరు మొత్తంగా వినియోగంలో వున్నందున బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కూడా ఆ కేటాయింపుల జోలికి వెళ్లలేదు. మిగులు నికర జలాలను మాత్రం పంపిణీ చేసి దిగువ రాష్ట్రమైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్?కు క్యారీ ఓవర్ కింద కేవలం 150 టియంసిలు మిగిల్చింది. ఇప్పుడు రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 మేరకు బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ రెండు రాష్ట్రాల మధ్య క్యారీ ఓవర్ కింద వున్న 150 టియంసిల మాత్రమే పంపకం చేయాలి. దీనితో పాటు గోదావరి జలాలు 80 టియంసిల కృష్ణకు చేరుతున్నందున తెలంగాణ వాటా ఎంతో నిర్ధారణ అయి వాటిని పంపకం చేయవలసి వుంది. ఇంతకు మించి పంపకానికి ఏమీ నీళ్లు మిగిలి లేవు. అదే జరిగితే రాష్ట్ర విభజన చట్టం 11వ షెడ్యూల్ ఉన్న ప్రాజెక్టులకు తోడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు రంగారెడ్డి దిండి ఎత్తిపోతల పథకాలు నిరుపయోగం అవుతాయి. ఈ ప్రమాదం గ్రహించే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో వ్యూహాత్మకంగా కేంద్రమంత్రి వద్ద హామీ తీసుకొని సుప్రీంకోర్టులో కేసు వెనక్కి తీసుకున్నారు.రాష్ట్ర విభజన అనంతరం 2015 డిసెంబరులో కృష్ణ జలాల పంపిణీ విషయంలో ఏపీ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు వేసిన స్పెషల్ లీవ్ పిటిషన్?లు సుప్రీంకోర్టులో విచారణకు వచ్చాయి. కృష్ణ జలాల పంపిణీ బేసిన్?లోని అన్ని రాష్ట్రాల మధ్య జరగాలనా? లేక రెండు తెలుగు రాష్ట్రాల మధ్యనా? అన్న విషయం మీద కేంద్ర ప్రభుత్వం అభిప్రాయం చెప్పాలని సుప్రీంకోర్టు కోరింది. కేంద్ర ప్రభుత్వం కొన్నాళ్లు నాన బెట్టి తుదకు రెండు తెలుగు రాష్ట్రాల మధ్యనే విచారణ జరగాలని చెప్పింది. ప్రస్తుతం తెలంగాణ వైపు నుంచి బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ఎదుట విచారణాంశాలుగా ఉన్న కొన్నింటిని పరిశీలిస్తే తెలంగాణ వ్యూహాన్ని అవగతం చేసుకోగలం: 1) ప్రాజెక్టుల వారీ కేటాయింపుల్లో కెసి కెనాలుకు ఉన్న కేటాయింపును సమీక్షించి బేసినులోని ప్రాజెక్టులకు తిరిగి పంపిణీ చేయాలి. 2) పక్క బేసినులోని ఆయకట్టుకు నీటిని సరఫరా చేస్తున్న కెసి కెనాల్ యస్ఆర్‌బిసి సాగర్ కుడి కాలువ తుంగభద్ర ఎగువ కాలువ పంట విధానంలో మార్పుచేసి ఆదా అయ్యే నీటిని ఇతర ప్రాజెక్టులకు కేటాయించాలి. 3) ఇతర మార్గాల ద్వారా వినియోగానికి అవకాశం ఉన్న తెలుగుగంగ ఆర్డీయస్ కుడి కాలువలకు ప్రాజెక్టుల వారీ కేటాయింపుల్లో బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ చేసిన నీటి కేటాయింపులను సమీక్షించాలి. ఇవీ తెలంగాణ డిమాండ్లలో కొన్ని. మొత్తం 18 అంశాలు విచారణాంశాలుగా ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 మేరకు విచారణ జరుపుతున్న ట్రిబ్యునల్ ముందు తెలంగాణ ప్రభుత్వం ఇలాంటి గొంతెమ్మ కోరికలు వ్యక్తం చేస్తే రేపు 1956 అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం సెక్షన్ 3 మేరకు వాస్తవంలో ట్రిబ్యునల్ ముందు విచారణ జరిగితే ఏపీ ప్రభుత్వానికి చుక్కలు చూపించడమేగాక ఏపీ ప్రజలకు కుచ్చుటోపీ పెడుతుంది.

# భయమూ ధైర్యమూ..!

విపత్తుకు, భయానికి దగ్గరి సంబంధం ఉంటుంది. విపత్తు వస్తుందేమోనని ముందే భయపడడం వేరు. విపత్తు వర్తమానంలోకి వచ్చినప్పుడు, దాన్ని అనుభవిస్తున్నప్పుడు కలిగే భయం ప్రాణాంతకంగా ఉంటుంది. పాముకాటు చిన్న ఉదాహరణ కావచ్చును కానీ, ఆపదకూ భయానికీ ఉండే సంబంధాన్ని సరిగ్గా చెబుతుంది. విషసర్పం కాకపోయినా, పాము కరిచినందున కలిగే భయం ప్రాణం తీస్తుందని, దేశంలో పాముకాటు మరణాలు అనేకం ఇట్లానే జరుగుతాయని చెబుతారు. కానీ, ముప్పు కలిగించే పరిస్థితి వచ్చినప్పుడు మనుషులు భయపడకుండా ఎట్లా ఉండగలరు? భయపడుతూనే ప్రాణరక్షణ కోసం ప్రయత్నించవలసి రావడంలోనే పెద్ద కష్టం ఉంటుంది. కళ్లెదుట మృత్యువు తాండవిస్తున్నా, నిబ్బరంగా ఉండగలగడం గొప్ప విషయమే. అటువంటివారినే మనం వీరులనీ శూరులనీ అంటాము. వాళ్లు తమతో పాటు పదిమందిని రక్షించగలుగుతారు. సామాన్యులు కూడా మృత్యువుకు తమను తాము అప్పగించుకుని ఊరుకోరు. నిబ్బరమో ధైర్యమో తగినంత లేకపోయినా ప్రాణాలు అరచేత పట్టుకుని బలహీనంగా ఎదిరించడం ప్రాణులన్నీ చేస్తాయి. భయమూ ధైర్యమూ కూడా కేవలం వ్యక్తిగత స్వభావాలు కావు. ఎవరో సాహసశూరుడు పరిస్థితిని విజయవంతంగా ఎదుర్కొంటూ ఉంటే తక్కినవారికి ఆశ కలుగుతుంది. పాలకుడో అధికారో మేమున్నాము భయం వద్దని చెబితే ధైర్యంగా ఉంటుంది. అండా దండా ఉంటే, రక్షకులు నమ్మకంగా కనిపిస్తే, ఎవరు ఎంతగా దడిపించినా దడుచుకోరు. మీడియానో, రాజకీయ నాయకులో భయపెడుతున్నారని రాజకీయనాయకులు వాపోవడం ఆశ్చర్యంగా ఉంటుంది. ధైర్యం ఇవ్వవలసింది తాము కదా, అది లోపించడం వల్లనే కదా, ఈ భయోత్పాతం!పిల్లలకైతే కష్టం తీవ్రత తెలియవద్దని, పసిమనసుల మీద భయం ముద్ర దారుణంగా ఉంటుందని పెద్దలు మభ్యపెడుతుంటారు. బహుశా అది అవసరం. పాలకులు తాము ప్రజలను ఎంత కన్నబిడ్డలుగా చూస్తున్నామని అనుకున్నప్పటికీ, ప్రజలను మభ్యపెట్టడం మంచిది కాదు. ప్రమాదం అనే బూచిని తరిమేశాను, ఇక నిద్రపొమ్మని ప్రజలను జోకొట్టడం కుదరదు. ఎందుకంటే, వారు మభ్యపడితే, ప్రమాదాలన్నీ హుష్ కాకీ అయ్యాయని అనుకుంటే జాగ్రత్తలన్నీ బలాదూర్ చేస్తారు. మరొకసారి ముంచుకువచ్చే ముప్పు ముందు నిస్సహాయంగా నిలబడతారు. కాబట్టి ప్రజలకు వాస్తవ పరిస్థితి గురించిన అవగాహనా అవసరం, ముందు ముందు ఆపద వస్తే ధైర్యంగా ఎదుర్కొనగలిగే నిబ్బరమూ అవసరమే. ధైర్యం చెప్పడం అంటే, ప్రమాదాన్ని ఉత్తుత్తి ప్రమాదంగా వ్యాఖ్యానించడం కాదు. కొవిడ్ కాలంలో సమాచార సాధనాలు తమంతట తాము ఏదో సంచలనం సృష్టించి భయపెట్టడం లేదు. వైద్య ఆరోగ్య రంగ సంస్థలు, నిపుణులు, అనేక అధ్యయనాలు చెబుతున్న మాటలనే పాఠకులకు, శ్రోతలకు అందిస్తున్నాయి. వ్యాధి వ్యాప్తి, టీకాకరణ ఒకేసారి జరుగుతున్న సన్నివేశం బహుశా ఇదే మొదటిసారి. ఈ మహమ్మారిని అర్థం చేసుకుని వేగంగా అరికట్టడం కోసం వైరస్ గమనాన్ని వెంటవెంటనే అధ్యయనం చేయవలసి రావడమూ ఇదే మొదటిసారి. ఉత్పరివర్తనాలో, వైరస్ విరూపాలో, వ్యాధితో పాటే పెరుగుతాయి. వాటి శక్తి మునుపటి రూపాల కంటె అధికంగా ఉండవచ్చు. అందువల్ల, శాస్త్రజ్ఞులు హెచ్చరించవలసి వస్తుంది. వైరస్ సోకినవారి లెక్కలను, మరణించిన వారి లెక్కలను ప్రభుత్వాలు మాయచేసినట్టుగా శాస్త్రజ్ఞులు, ప్రజారోగ్య నిపుణులు చేయరు. ప్రమాదావకాశాలున్నాయని వారికి ఖచ్చితంగా తెలియకపోయినప్పటికీ లేశమాత్రం ఆస్కారమున్నట్టు తోచినా వారు హెచ్చరికలు చేస్తారు. అటువంటి హెచ్చరికల కారణంగా ప్రజలలో సహజంగానే ఆందోళన కలుగుతుంది. ఆ ఆందోళనను ఉపశమింపజేసి, తామున్నా మన్న భరోసాను ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానిది. పాలకులకు ప్రజలలో బలం ఉండవచ్చును కానీ, అది వారిని సర్వజ్ఞులను చేయదు. ప్రపంచాన్ని అతలాకుతలం చేస్తున్న ఒక ఉపద్రవాన్ని తేలిక చేసి మాట్లాడడం బాధ్యత కలిగిన నాయకులు చేయవలసిన పని కాదు. ఉద్రిక్త, భయోత్పాత వాతావరణాన్ని తేలికపరచడం వేరు, వాస్తవ ప్రమాదాన్ని తేలిక చేయడం వేరు. మునుపు వచ్చిన రెండు విడతల కొవిడ్‌ను అయినా, రేపు వస్తుందని హెచ్చరికలు వింటున్న మూడో విడత కానీ, తేలికగా తీసిపారేయవలసిన ప్రమాదాలు కావు, లక్షలాది మంది ప్రాణాలను బలిగొన్న మృత్యు ప్రభంజనాలు. నాయకులు, వారి ఆధ్వర్యంలో విపత్తును ఎంత వాస్తవికంగా పరిగణిస్తున్నారన్నది వారి చర్యల ద్వారా, మాటల ద్వారా వ్యక్తం అవుతుంది. ప్రస్తుత వ్యాప్తి తగ్గుముఖంలో ఉండవచ్చు, కానీ, రేపటి గురించి ఆందోళన ఆవరించినప్పుడు ఒక్కసారిగా అన్ని తాళాలూ తెరిచి, పగ్గాలు వదిలేస్తే, అది ఏ వైఖరిని సూచిస్తుంది? ఇక సడలిస్తారు అనుకున్నపుడు ప్రభుత్వాలు కొనసాగించిన సందర్భాలున్నాయి కానీ, సమాజం మరికొంతకాలం ఏదో రకమైన నియంత్రణ కొనసాగుతుందని అనుకుంటున్నప్పుడు అందుకు విరుద్ధంగా జరిగితే, అది విశ్వాసాన్ని ధైర్యాన్ని ఇస్తుందా? మాజీ ఆరోగ్యమంత్రులూ, ఆరోగ్యబాధ్యతలు నిర్వహిస్తున్న మహామంత్రులూ తామే జనసమ్మర్దాలను ప్రోత్సహించడం బాధ్యత అవుతుందా?

# నిమ్మరైతు కంట కన్నీటి చెమ్మ



పశ్చిమగోదావరి జిల్లాలో మెట్టప్రాంతపు మండలాలలోని 60వేల ఎకరాలలో నిమ్మ తోటలు విస్తరించి ఉన్నాయి. పెదవేగి, ద్వారకాతిరుమల, నల్లజర్ల, జంగారెడ్డి గూడెం, దేవరపల్లి, కొయ్యలగూడెం, లింగపాలెం, కామవరపుకోట తదితర మండలాలలో రైతులు అత్యధికంగా నిమ్మపంట సాగు చేస్తున్నారు. దేశంలోనే అతిపెద్ద నిమ్మకాయల మార్కెట్ జిల్లా కేంద్రం ఏలూరులోనే ఉంది. ఇక్కడ నుంచి ఇతర రాష్ట్రాలకు రోజూ వందలాది లారీలలో నిమ్మకాయల ఎగుమతి జరుగుతుంది. ప్రతి సంవత్సరం మార్చి నుంచి జూన్ వరకు నిమ్మకాయలకు గిరాకీ ఉండడంతో ఈ కాలంలోనే రైతులకు కాస్త ఆదాయం వస్తుంది. అయితే గత సంవత్సరం నిమ్మ మార్కెట్ సీజన్ లోనే కరోనా మహమ్మారి వచ్చింది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో లాక్‌డౌన్ అమలు చేయడం వల్ల ఎగుమతులు లేక మార్కెట్‌లో కనీస ధర రాక నిమ్మ రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఈ ఏడాది మార్చి నెలలో రైతులకు ధర కాస్త ఆశాజనకంగా ఉండటంతో సంతోషపడ్డారు. అయితే ఆ సంతోషం ఎంతో కాలం లేదు. ఒకానొక దశలో కిలో నిమ్మకాయలకు రైతుకు రూ.100 నుంచి రూ.120 వరకు ధర వచ్చింది. సరాసరి ధర రూ.40 నుంచి రూ.50 వరకు ఉండటంతో అప్పుల బారి నుంచి గట్టెక్కుతామని నిమ్మరైతులు ఆశ పడ్డారు. అయితే వారి ఆశలపై నీళ్లు చల్లుతూ కరోనా సెకండ్ వేవ్ ఉధృతంగా వచ్చింది. రాష్ట్రాలలో మళ్ళీ కర్ఫ్యూలు, లాక్‌డౌన్‌లు అమలు చేయడంతో ఎగుమతులు నిలిచిపోయాయి. మార్కెట్‌లో నిమ్మకాయల కొనుగోలును వ్యాపారులు నిలిపివేయడంతో ధరలు పతనమయ్యాయి. రైతులు మళ్ళీ తీవ్రంగా నష్టపోయారు. నిమ్మరైతుల కంట కన్నీటి చెమ్మ జాలువారుతోంది. జూన్ 18, 19 తేదీల్లో కిలో నిమ్మకాయలకు రూ.3 మాత్రమే రైతుకు ధర వచ్చింది. 50 కేజీల బస్తా నిమ్మకాయలను కోయడానికి, రవాణాకు రైతుకు రూ.410 వరకు ఖర్చవుతుంది. 50 కేజీల నిమ్మకాయల బస్తాకు రూ.150 వస్తే వ్యాపారుల కమిషన్, దిగుమతి కూలీల ఖర్చు పోగా రైతు చేతికి రూ.125 మాత్రమే వచ్చింది. పంట పెట్టుబడి ఖర్చులు అలా ఉంచితే, నిమ్మకాయలు కోసి మార్కెట్‌కి తీసుకువెళితే రవాణా, కూలీ ఖర్చులు రాకపోగా రైతే తిరిగి రూ.285 పైగా ఎదురు పెట్టుబడి పెట్టవలసి వచ్చింది. దీంతో పశ్చిమగోదావరి జిల్లా నల్లజర్ల మండలం దూబచర్లలో రైతులు గుండుగొలను- రాజమండ్రి జాతీయ రహదారిపై నిమ్మకాయలు పారబోసి నిరసన వ్యక్తం చేశారు. ఇప్పుడే కాదు, అనేక సంవత్సరాలుగా నిమ్మకాయలకు కనీస ధర రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఫలితంగా అప్పుల ఊబిలో కూరుకుపోతూ వ్యవసాయం చేయలేక నిమ్మతోటల సాగు విరమించుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. నిమ్మచెట్లను పెంచిన చేతులతోనే రైతులు కన్నీటి మయమవుతూ చెట్లను నరికి వేస్తున్నారు. అయినా ప్రభుత్వం వైపు నుంచి కనీస స్పందన లేదు. రైతులను ఆదుకోవాలనే ఆలోచన లేదు. ఉద్యాన, మార్కెటింగ్ శాఖల అధికారులు నిమ్మరైతుల వైపు కనీసం కన్నెత్తి చూడడం లేదు. రైతులు కష్టపడి పండించిన పంటలకు మార్కెట్లో కనీస ధర రాక నష్టపోతే ఆ సందర్భాలలో ధరల స్థిరీకరణ నిధి పథకం అమలు చేసి ఆదుకుంటా మనేది అధికార పక్షం ఎన్నికల హామీ. గత సంవత్సరం దానిని తూతూమంత్రంగా ప్రారంభించి వదిలివేశారు. ఈ సంవత్సరం ప్రభుత్వం నుంచి అటువంటి ప్రయత్నం ఏమీలేదు. ఎకరా నిమ్మసాగుకు సంవత్సరానికి పెట్టుబడి రూ.85000 వరకు ఖర్చవుతుంది. కౌలు మరో 50 వేలు పైగా ఉంది. దీంతో పెట్టుబడి మొత్తం రూ.1,35,000 పైగా అవుతోంది. దిగుబడి 30 నుంచి 35 క్వింటాళ్లు కాగా రాబడి రూ.40 వేలు కూడా రావడం లేదు. నిమ్మ రైతులకు నష్టాలు, కష్టాలు, అప్పులే మిగులుతున్నాయి. 'అమ్మ జన్మనిస్తే.. నిమ్మ పునర్జన్మ నిస్తుంది..' అనే నానుడి ఉంది. గత సంవత్సరం ఈ నినాదంతో తెలంగాణ ప్రభుత్వం కొంత ప్రచారం చేసింది. ఇదే తరహాలో మన రాష్ట్రప్రభుత్వం కూడా, 'ప్రతిరోజు ప్రతి వ్యక్తి ఒక నిమ్మకాయ వాడండి.. రోగ నిరోధక శక్తి పెంచుకోండి.. కరోనాను నివారించండి' అని ప్రచారం నిర్వహించి నిమ్మకాయల వినియోగం పెంచి నిమ్మ రైతులకు కనీస ధరలు వచ్చేలా చర్యలు చేపట్టాలి. కిలో నిమ్మకాయలకు కనీస ధర రూ.30 పైగా నిర్ణయించి అవసరమైతే ప్రభుత్వమే వాటిని కొనుగోలు చేసి నిమ్మరైతులను ఆదుకోవాలి. ఇతర రాష్ట్రాలలో కర్ఫ్యూలు, లాక్‌డౌన్‌ల వల్ల కలుగుతున్న రవాణా ఇబ్బందులను తొలగించాలి. ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు లేవనే పేరుతో వ్యాపారులు నిమ్మకాయ ధరలు తగ్గించి రైతులను మోసగించే చర్యలను అడ్డుకోవాలి. నిమ్మరైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం తప్ప మరో మార్గం లేదు. గిట్టుబాటు ధర కోసం వాళ్ల ఆందోళనలకు సమాయత్తం కావాలి. గ్రామగ్రామాన సంఘటితం కావాలి.

## ప్రైవేట్ వర్శిటీల్లో అగ్రస్థానంలో బిఐహెచ్ఈఆర్

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : చెన్నైకు చెందిన భారత్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ భారతదేశంలోనే నెంబర్ వన్ ప్రైవేట్, డీమ్డ్ యూనివర్శిటీగా అవతరించింది. అంతేకాకుండా యూనివర్శిటీకి చెందిన నాలుగు కార్యక్రమాలు ఇనిస్టిట్యూషన్స్ ర్యాంకింగ్స్-2021లో అగ్రస్థానాన్ని సంపాదించాయి. ఈ ర్యాంకింగ్స్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ ర్యాంకింగ్స్ అయిన ఎస్సిఎల్ మెగో ఇనిస్టిట్యూట్ ఎల్స్ వీర్ భాగస్వామ్యంతో పరిశోధన చేసి ప్రచురించింది. కేవలం ప్రపంచస్థాయి ప్రమాణాలు, గత ఐదేళ్లుగా యూనివర్శిటీ యొక్క పనితీరు ఆధారంగా మాత్రమే ర్యాంకుల్ని ప్రకటిస్తారు. ఈ సందర్భంగా భారత్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ప్రెసిడెంట్ డాక్టర్ జె. సందీప్ ఆనంద్ మాట్లాడుతూ ఎస్సిఎల్ మెగో ర్యాంకింగ్స్ తమ ఫ్యాకల్టీ మెంబర్స్, స్టాఫ్, స్కాలర్స్, విద్యార్థుల యొక్క ప్రతిభకు దక్కిన ప్రతిఫలమని అన్నారు.

## వెడ్డింగ్స్ బై కెనాన్' సరికొత్త ప్రచారం



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : 'వెడ్డింగ్స్ బై కెనాన్' పేరిట కెనాన్ ఇండియా తన వాణిజ్య చిత్రం మొదటి దశ ప్రచారంలో భాగంగా కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కీలక మార్కెట్ల కోసం విడుదల చేసింది. స్వయంగా కెనాన్ ను వినియోగించుకునే ప్రముఖ నటుడు మమ్ముట్టి ఈ టెలివిజన్ వాణిజ్య చిత్రాన్ని విడుదల చేయగా, వివాహ ఫోటోగ్రఫీ విభాగంలో బ్రాండ్ అంకితభావానికి ఇది మరింత మద్దతు ఇస్తోంది. తమ జీవితంలో అత్యంత మరపురాని రోజులను జీవితాంతం గుర్తుంచుకునేందుకు ప్రణాళిక రూపొందించుకున్న 'జస్ట్ బోర్న్ కపుల్'ను ఈ క్యాంపెయిన్ ద్వారా కెనాన్ చేరుకుంటుంది.

## న్యాయవాదులకు అండగా జగనన్న ప్రభుత్వం:ప్రభు త్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేటజూన్23ప్రజాపాలన:రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదులకు అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభు త్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉ దయభాను అన్నారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా న్యాయవాదుల సంక్షేమాన్ని మరిచిన గత ప్రభుత్వాలు న్యాయవాదులకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాద యాత్రలో న్యాయవాదులకు ఇచ్చిన హామీలను అమ లు పరుస్తూ ముందుకు వెళు తున్నారని అన్నారు. న్యా యవాదులకు డెత్ బెనిఫిట్స్ కింద రూ. 1.36 కోట్లను విడుదల చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా లా నేస్తం 2021-22 సంవత్సరానికి గాను రాష్ట్ర బడ్జెట్ లో రూ. 16.64 కోట్ల ను విడుదల చేసిన సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్, జగ్గయ్యపేట బార్ అసోషియేషన్ వారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనం తరం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఉదయభానుకి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆ ర్ సీపీ లీగల్ సెల్ నాయకులు కోటంరాజు వెంకటేష్ శర్మ , జగ్గయపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప సుపులేటి సత్య శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరరావు, హౌ సింగ్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ ఈశ్వ ర ప్రగడ జగన్నాథరావు, బూడిద నరసింహరావు, లక్ష్మ ణ్ నాయక్, శ్రీనివాస రెడ్డి, న్యాయవాదులు తదిత రు లు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట కోవిడ్ కేర్ సెంటర్ కు దాతల విరాళాలు



జగ్గయ్యపేటజూన్23ప్రజాపాలన: పట్టణంలోని బా లికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 100 పడకలతో ఏర్పాటు చేసిన కోవిడ్ కేర్ సెంటర్ కు దా తలు విరాళాలు అందజేస్తున్నారు. జగ్గయ్యపేట మం డలంలోని చిల్లకల్లు గ్రామానికి చెందిన గోరంట్ల శ్రీనివా సరావు కోవిడ్ బాధితులకు చికిత్స నిమిత్తం రూ. 13 ,500 వేల నగదు ను రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్య పే ట శాసనసభ్యులు సామినేని ఉదయభానుకి అందజే శారు. అదేవిధంగా మండలంలోని గౌరవరం గ్రామాని కి చెందిన షేక్ పుల్లా సాహెబ్ కోవిడ్ బాధితులకు చికి త్స నిమిత్తం రూ. 5 వేల నగదును ఆయనకి అందజే శారు.

# నూతన విద్యా విధానంపై కార్యాచరణను రూపొందిస్తున్న సీఎం

### వ్యవసాయం, విద్య, ఆరోగ్య రంగాల్లో సమూల మార్పులు

### రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని

### శ్రీద్వారకాధీశ నమోనమ: గ్రంథాన్ని రచించడం అభినందనీయం

### శేషాద్రి కొండపై కొలువుదీరిన ప్రసిద్ధ దేవాలయం చిన్నతిరుపతి

### మాటూరిని అభినందించిన మంత్రి కొడాలి నాని





గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 23: రాష్ట్రంలో నూతన విద్యా విధానంపై సీఎం జగన్మోహనరెడ్డి కార్యాచరణు రూపొందిస్తున్నారని, ఈ మేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్టు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. బుధవారం కృష్ణాజిల్లా గుడివాడ రాజేంద్రనగర్లోని ఇంటి దగ్గర మంత్రి కొడాలి నానిని వైసీపీ నందివాడ మండల అధ్యక్షుడు పెయ్యల ఆదాం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్, ఆయా పోస్టుల ఇంటర్వ్యూల సమాచారం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అంగన్వాడీ పోస్టుల భర్తీ సమాచారం తెలియకపోవడం వల్ల అనేక మంది దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని చెప్పారు. దీనిపై మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గంలో రెండు అంగన్ వాడీ టీచర్, 12 అంగన్ వాడీ ఆయా పోస్టులకు ఈ నెల 16 వ తేదీన గుడివాడ ఆర్డీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరిగాయని చెప్పారు. ఈ పోస్టులకు 76 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. అంగన్ వాడీ పోస్టుల భర్తీకి సంబంధించి నోటిఫికేషన్ వివరాలను ఆయా గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో పనిచేస్తున్న ఏ ఒక్క ఉద్యోగినీ తొలగించడం లేదని, ఒక్క సెంటర్ను కూడా మూసివేయడం లేదని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేశారన్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుంటూ విద్యా విధానంలో మార్పులకు శ్రీకారం చుడుతున్నారని తెలిపారు. విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియంలో చెప్పాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆరాటపడుతున్నారని, పిల్లలకు మంచి విద్యనందించాలని తపిస్తున్నారన్నారు. ఇందు కోసం ఎంత ఖర్చు చేయడానికైనా వెనకాడడం లేదన్నారు. నూతన విద్యా విధానంపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పిస్తామన్నారు. అంగన్ వాడీ కేంద్రాల్లో నాడు - నేడు అమలుకు కూడా కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరుగుతుందన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయం, విద్య, ఆరోగ్య రంగాల్లో సమూల మార్పులు తీసుకువచ్చారని చెప్పారు. రాష్ట్రంలో 55 వేల అంగన్వాడీ కేంద్రాలున్నాయని, వీటిలో ఏ ఒక్క కేంద్రాన్ని తగ్గించేది లేదని తెలిపారు. నూతన విద్యా విధానంలో భాగంగా నాణ్యమైన విద్య, నాణ్యమైన బోధన, నాణ్యతతో కూడిన మౌలిక సదుపాయాల కల్పన జరుగుతాయన్నారు. ఇవన్నీ రెండేళ్ళలో పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుందని తెలిపారు. నూతన విద్యా విధానం వల్ల విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. భవిష్యత్ తరాలకు కూడా ఎన్నో ప్రయోజనాలు అందుతాయన్నారు. ఆట స్థలం లేని పాఠశాలలకు నాడు - నేడులో భాగంగా భూమిని కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. వచ్చే జూలై 1 వ తేదీ నుండి నాడు - నేడు రెండవ విడత ప్రారంభం కానుందని మంత్రి కొడాలి నాని తెలిపారు.

శేషాద్రి కొండపై కొలువు దీరిన సుదర్శన క్షేత్రం ద్వారకా తిరుమల చిన్న తిరుపతిగా ప్రసిద్ధి చెందినదని, ఈ ఆలయంపై శ్రీద్వారకాధీశ నమోనమ: గ్రంథాన్ని రచించడం అభినందనీయమని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. బుధవారం కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని ఇంటి దగ్గర మంత్రి కొడాలి నానిని ప్రముఖ వ్యాపారవేత్త, రచయిత మాటూరి రంగనాథ్ కలిశారు. ఈ సందర్భంగా ద్వారకా తిరుమలలోని శ్రీవేంకటేశ్వర స్వామిపై రాసిన శ్రీ ద్వారకాధీశ నమోనమ: గ్రంథాన్ని మంత్రి కొడాలి నానికి అందజేశారు. స్వామివారి అనుగ్రహం, మంత్రులు కొడాలి నాని, వెల్లంపల్లి శ్రీనివాస్ సహకారం వల్ల తన భార్య డాక్టర్ మాటూరి శ్రీవల్లి ద్వారకా తిరుమల దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా కొనసాగుతోందని రంగనాథ్ చెప్పారు. శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం గురించి సవివరంగా భక్తులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో గ్రంథాన్ని రచించడం జరిగిందన్నారు. ఈ పుస్తకంలో దత్త దేవాలయాలు, వేద పాఠశాల, డిగ్రీ కళాశాల, గోశాలతో పాటు ఆలయంలో జరిగే క్రతువులు, అన్నదానం వంటి విషయాలను పొందుపర్చానని చెప్పారు. అనంతరం శ్రీద్వారకాధీశ నమోనమః గ్రంథాన్ని మంత్రి కొడాలి నాని ఆసక్తిగా చదివారు. ద్వారకా తిరుమలలోని శేషాద్రి కొండపై శ్రీవేంకటేశ్వర స్వామి కొలువు తీరి ఉన్నారని, స్వామి వారిపై గ్రంథాన్ని రాయడం ఎంతో అదృష్టమని మంత్రి కొడాలి నాని అన్నారు. ఈ గ్రంథంలో నిత్య కార్యక్రమాలు, విశేష ఉత్సవాలు, ఇతర ఆలయాలు, చూడదగిన ప్రదేశాలను చక్కగా వివరించారని తెలిపారు. గ్రంథకర్త మాటూరిని మంత్రి కొడాలి నాని అభినందించారు.

## ప్రాణాలు లెక్కచేయకుండా కుటుంబానికి దూరంగా ఉంటూ చేస్తున్న త్యాగాలు మరువలేనివని:శ్రీరాం రా జగోపాల్ తాతయ్య




జగ్గయ్యపేట23జూన్(ప్రజాపాలన) కరోనా సమ యంలో రోగులకు సేవలు అందించిన ఫ్రంట్ లైన్ వారియర్స్ కి కృతజ్ఞతపత్రం,షీల్డ్ లతో సత్కరించిన తెలు గుదేశం పార్టీ జాతీయ కోశాధికారి,మాజీ శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య,ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థి తులలో ప్రజల ప్రాణాలు కాపాడేందుకు మీ ప్రాణాలు ప ణంగా పెట్టి, కరోనా సోకితే కుటుంబ సభ్యులే దగ్గరకు రాకుండా వదిలేసి వెళ్తున్న పరిస్థితుల్లో మీరు చేస్తున్న సేవలు అభినందనీయమని,కరోనా విపత్తుసమయం లో రాష్ట్రంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ గా ఉన్న వారి సే వలకు కృతజ్ఞతలు తెలియజేయాలనే ఆలోచనతో చంద్రబాబు నాయుడు ఫ్రంట్ లైన్ వారియర్స్ అంద రికీ కృతజ్ఞత ప్రతాలను పంపడం జరిగిందని, వాటితో పాటుగా శ్రీరాం రాజగోపాల్ ప్రత్యేకముగా తయారు చేయించిన షీల్డ్ మరియు ప్రత్యేక కృతజ్ఞత పత్రం ఈ రోజు ఫ్రంట్ లైన్ వారియర్స్ అందరికీ అందించడంజ రిగిందని తెలిపారు. కరోనా నుంచి ప్రజలు ప్రాణాలు కాపాడేందుకు మీరు చేస్తున్న పోరాటం, మీరు పడు తున్న ఆరాటం చూసి తెలుగుదేశం పార్టీ మీకు చేతు లెత్తి మొక్కుతుందని మీ ప్రాణాలు లెక్కచేయకుండా కుటుంబానికి దూరంగా ఉంటూ మీరు చేస్తున్న త్యాగాలు మరువలేనివని, భగవంతుని ఆశీర్వాదంతో మీరంతా ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూ ర్తిగా కోరుకుంటున్నట్లు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తెలిపారు,ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మేకా వెంకటేశ్వర్లు,మైనేని రాధ,కటికల అని ల్,వేము ల రామకృష్ణ,కొఅకుటి సైదులు,పొట్టబతిన గంగాధర్, కేళి నాగేశ్వరరావు,తదితరులు ఉన్నారు.

# ట్రాఫిక్ ప్రీ టౌన్ గా పొన్నూరు




పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి:పొన్నూరు పట్టణాన్ని ట్రాఫిక్ ఫ్రీ టౌన్ గా చేయాలన్న సంకల్పంతో కొన్ని ప్రతిపాదనలు చేశామని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య తెలిపారు. గుడ్ మార్నింగ్ పొన్నూరు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం పట్టణంలోని ట్రాఫిక్ సమస్యలను పాదయాత్ర ద్వారా పరిశీలించారు. స్థానిక నిడుబ్రోలులోని ఓవర్ బ్రిడ్జి డౌన్ నుంచి కల్పనా బిల్డింగ్ వరకూ,బాపట్ల రోడ్డులోని ఆచార్య ఎన్.జి రంగా, భారతీదేవి స్మృతుల వద్ద నుంచి చింతలపూడి వరకూ డివైడర్ సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు అంచనాలను తయారు చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే విలేఖరుల కు తెలిపారు. అదేవిధంగా సుదూర ప్రాంతాల నుంచి పట్టణంలోకి విచ్చేసే వారికి ఇబ్బందులు తలెత్తకుండా ఊర్ల పేర్లు తెలిసే విధంగా ప్రధాన కూడళ్ళలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. సెంటర్ లో పాదయాత్ర చేసేటప్పుడు అటుగా రేపల్లె వెళుతున్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ తో ఎమ్మెల్యే కలిసి మాట్లాడారు. ట్రాఫిక్ సమస్య విషయం కూడా వారిరువురు మధ్య చర్చనీయాంశమైంది. పట్టణంలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని మున్సిపల్ అధికారులకు చెప్పారు. ఆదివారం జరిగిన మెగా వ్యాక్సినేషన్ డ్రైవ్ లో పాల్గొని విజయవంతం చేసిన ప్రతిఒక్క అధికారికి, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విషయంలో మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఉదయం మున్సిపల్ , సచివాలయ ఉద్యోగులు, సిబ్బందితో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే పాదయాత్ర లో మున్సిపల్ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు, డి.ఇ ఆకుల శ్రీనివాసరావు, స్థానిక వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసంఘ్ రూపకర్త శ్యాంప్రసాద్ ముఖర్జీ 69వ వర్ధంతి

వత్సవాయి23జూన్(ప్రజాపాలన) భారత దేశ, పటిష్ట తా మార్గ దర్శి, జనసంఘ్ రూపకర్త శ్యాంప్రసాద్ ము ఖర్జీ 69వ, వర్ధంతి సందర్భంగా,బీజేపీ కార్యకర్త లు ,వ త్సవాయి మండలంలో ఘనంగా నివాళులు అ ర్పిం చడం జరిగింది. ఈ సందర్భంగా, మొక్కలు నాటడం మరియు పళ్ళు పంచడం జరిగింది, ఇదే పళ్ళు పంప కం, వత్సవాయి( పీహెచ్ సి, )గవర్నమెంట్ హాస్పిటల్ లో జరుపుతున్న సందర్భంలో, వాక్సినేషన్ చేయించు కున్న, ప్రజలకు, అత్యవసరమయిన,పారాసెటామోల్ కొరత అర్థం చేసుకున్న బీజేపీ నాయకులు, వెంటనే 1300, ఒక వేయి మూడు వందల టాబ్లెట్స్ , నర్సింగ్ సూపరింటెండెంట్ లక్ష్మి అందచేయడం జరిగింది, ఇం కా అవసరం అయితే అందచేస్తాం అని, బీజేపీ నాయ కులు స్పష్టం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో భా రతీయ జనతా పార్టీ వత్సవాయి మండల పార్టీ అధ్య క్షులు దామాల ప్రసాద్,ఇంచార్జ్ ధరణికోట వెంకట ర మణ, జిల్లా బిసి యువ మోర్చా కార్యదర్శి మన్యం మురళి, కార్యదర్శి భూదాటి వెంకటరెడ్డి, జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు గొప్ప సత్యం, మండల కార్యదర్శి పగడాల శ్రీనివాసరావు, పిల్లె%శీ% కోటయ్య, గ్రామ నాయ కులు రఘువర్మ, వెంకటేశ్వర్లు గారు పాల్గొన్నారు.

## అన్ని అర్హతలు ఉంటేనే కౌలు రైతుకి పంట సాగు హక్కు పత్రం : తహశీల్దార్

వేటపాలెం, జూన్ 23 (ప్రజాపాలన): కౌలుదారుడు విధిగా వారు కౌలు చేసే పొలం సర్వేనెంబర్, పండించిన పంట వివరాలు పూర్తిగా ఇస్తేనే వారికీ సిసిఆర్సి కార్డు ఇవ్వాలని వేటపాలెం తహశీల్దార్ కె ఎల్ మహేశ్వరరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పందిళ్లపల్లిలో రైతు భరోసా కేంద్రంలో రైతులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పరంగా కౌలు రైతులు లబ్ది పొందాలంటే ప్రతి రైతు తప్పనిసరిగా సిసిఆర్సి కార్డు కలిగి ఉండాలన్నారు. పంట సాగు హక్కు పత్రదారులు ఈ క్రాప్ అర్హత కలిగి రైతు భరోసా కేంద్రాల నుంచి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు పొందవచ్చన్నారు. రైతులు బ్యాంకు లోన్, సబ్సిడీ స్కీం అర్హత పొందాలన్న సిసిఆర్సి కార్డు కావాలన్నారు. సిసిఆర్సి కార్డు కావలసిన రైతులు విఆర్ఓ, విఎఎ, సర్వేయర్లను సంప్రదించి రైతు ఆధార్ కార్డ్, ఫోటో, భూ సర్వే నెంబర్ వివరాలతో అర్జిని భర్తీ చేయాలన్నారు. అనంతరం మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ పొలం యజమాని కౌలు రైతులకు కౌలుకి సంబందించిన అంగీకారపత్రాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఐ కాశీవిశ్వనాథ్, పందిళ్లపల్లి పంచాయతి కార్యదర్శి ఎన్ సూర్యనారాయణ, విఆర్ఓ మునీర్, సదానందరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.











# పూలే, అంబేడ్కర్ రాజ్యాధికార సమితి ఆంధ్రప్రదేశ్ స్టేట్ వర్కింగ్ కన్వీనర్‌గా నమ్మి అప్పారావు









హైదరాబాద్, జూన్ 23, ప్రజాపాలన ప్రతినిధి:సమ సమాజ నిర్మాతలు బుద్ధుడు, మహాత్మాగాంధీ జ్యోతిరావుపూలే, బాబా సాహెబ్ అంబేడ్కర్ ల ఆలోచనా విధానాన్ని బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ వర్కింగ్ కన్వీనర్ గా నియమించిన కేంద్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు నమ్మి అప్పారావు. విజయవాడ, మచిలీపట్నం పార్లమెంటు నియోజక వర్గాల్లో కమిటీలను నియమించే బాధ్యతలను తీసుకుంటున్నట్లు

ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన 50 మందిని మెంబర్ షిప్ గా %్రూూ=ూ% లో జాయిన్ చేయించారు. పార్లమెంట్ నియోజక వర్గాల్లో సమర్థవంతమైన వారిని గుర్తించి కనీసం 7 కులాలకు చెందిన 21 మందితో పార్లమెంటు, అసెంబ్లీ మండల కమిటీలను ఏర్పాటు చేసి, బహుజన కులాల మధ్య ఉన్న అంతరాలను తొలగించి, కనీసం ప్రతి మండలానికి 2 వేల సభ్యత్వాలను

పెంపొందిస్తూ తద్వారా బహుజనుల ఆత్మగౌరవాన్ని సాధిస్తూ, బహుజన రాజ్యాధికార ఆవశ్యకతను గుర్తించే విధంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా బహుజనాభివృద్ధికి ,బహుజనుల ఐక్యతకు పాటుపడుతున్న నమ్మి అప్పారావు గురించి విశేషాలు .....

పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవపున్నయ్య, నందూరి ప్రసాదరావు తదితరుల రాజకీయ తరగతలకు హాజరై వారిని

ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకున్నారు నమ్మి అప్పారావు... తన తండ్రి అప్పలస్వామి నుంచి వామపక్ష భావాలను పుణికి పుచ్చుకున్నారు. మదర్ థెరిస్సా, జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ మరియు అనేక సంఘ సంస్కర్తల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించి, యువతను వారి అడుగుజాడల్లో నడిచేలా తన కృషి చేస్తున్నారు. బిసి సంఘాలను సమన్వయ పరిచి వాటి చైతన్యానికి విశేష కృషి చేశారు.









చిన్నతనం నుంచి సమాజ సేవను చేస్తూ.. సిపిఎం పార్టీలో క్రియాశీలక పాత్రను పోషించారు.. సిపిఎం పార్టీలో డివిజనల్ సెక్రటరిగా, 2002లో సిపిఐలో సహాయ కార్యదర్శిగా... బిసి హక్కుల సాధన సమితిలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కొనసాగారు. 1990 లో విజయవాడ సిఐటియు, ఏఐటియుసి యారక్ వర్కర్స్ యూనియన్ ల ప్రధాన కార్యదర్శిగా ఉంటూ వర్కర్స్ సమస్యల పరిష్కారానికి తన కృషి చేస్తున్నారు.

2009లో విజయవాడ (పశ్చిమం) అసెంబ్లీ నియోజకవర్గానికి బిసి సంఘాల ఎమ్మెల్యే ( ఇండిపెండెంట్)గా పోటీ చేశారు. యాదవ కళ్యాణ మండపం నిర్వాహణ కమిటీ అధ్యక్షులుగా,

అభివృద్ధి కమిటీ జాయింట్ సెక్రటరీగాను... వెనుకబడిన కులాల

సమైఖ్య సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఉన్నారు. ఎస్సి,ఎస్టి, బిసి, మైనార్టీ సంఘాల రాష్ట్ర కో కన్వీనర్ గా వ్యవహరించారు.

బహుజనుల ఐక్యతకై పోరాడుతూ , బహుజనాభివృద్ధికి బాటలు వేస్తున్న పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ వర్కింగ్ కన్వీనర్ గా ఎన్నిక కావడం పట్ల నమ్మి అప్పారావు సంతోషం వ్యక్తం చేశారు . బహుజన సమస్యల పరిష్కారానికి , బహుజనుల అభివృద్ధికి , బహుజనులను ఐక్యతకు తన వంతు

కృషి చేయడానికి ఈ అవకాశం కల్పించిన నేషనల్ కన్వీనర్ పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి శివభాగ్యరావు బహుజనకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు . విజయవాడ, మచిలీపట్నం పార్లమెంటు నియోజక వర్గాల్లో బహుజనులు అధిక సంఖ్యలో ఉన్నారని వారి గొంతుకను వినిపించేందుకు వారధిగా పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి నిలపడంలో అందరు బహుజనుల మద్దతుతో ముందుకు వెళ్తానని ఆయన ప్రతిజ్ఞ చేశారు .ఈ సందర్భంగా అప్పారావుకు నేషనల్ కన్వీనర్ పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి శివభాగ్యరావు బహుజన శుభాకాంక్షలు తెలిపారు.









# పింఛన్ ఇప్పించండి మహాప్రభో



జగ్గయ్యపేట23జూన్(ప్రజాపాలన)జగ్గయ్యపేట మం డలం షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన 70 సం వత్సరాల వయస్సు గల ఉదారి రాజమ్మ అనే వృద్ధు రాలు షేర్ మహ్మద్ పేట సచివాలయానికి వెళ్ళి నాకు పెన్షన్ ఇప్పించండి మహాప్రభో అని స్థానిక సచివా ల య అధికారులను వేడుకున్న దృశ్యాలు కనబడ్డాయి .వివరాల్లోకి వెళితే 70 సంవత్సరాల వయస్సు గల ఉదారి రాజమ్మ భర్త అయినా ఉదారి సూర్యనా రా యణకు వృద్ధాప్య పెన్షన్ తీసుకుంటూ గత సుమారు 11 నెలల క్రితం తన భర్త చనిపోయాడని,నాకు పింఛ న్ ఇప్పించమని సచివాలయం చుట్టూ తిరుగుతున్న ట్లు మీడియా సాక్షిగా అధికారులు వేడుకోవడం కొస మెరుపు.సచివాలయ తాలూకు సిబ్బంది వివరాలు తెలియజేస్తూ ఆమె భర్త చనిపోయిన మాట వాస్తవ మేనని,కానీ ఒకే రేషన్ కార్డులో కొడుకు కోడలు వారి పిల్లలు ఉండటం జరిగిందని,ఆమె కొడుకు కూడా మ రణించి తన కోడలైన ఉదారి మాధవి కి విత్తంతు పె న్షన్ తీసుకుంటున్నదని,ఒకే రేషన్ కార్డు లో ఇద్దరికీ పెన్షన్ ఇవ్వడం సాధ్యపడదని,రేషన్ కార్డు లో నుండి విడదీసి వేరొక రేషన్ కార్డు తీసుకుంటేనే తప్పా ఆ మెకి పెన్షన్ రాదని వారు తెలియజేశారు.కాని ఉదారి రాజమ్మ తను,తన కోడలు వేరువేరుగా ఉంటున్నామని,నాకు ఏ ఆధారం లేదని,కనుక ప్రభుత్వ అధికా రు లు వెంటనే స్పందించి తనకు పించన్ అందించేలా చూడాలని ఆమె ప్రాధేయపడారు.తక్షణమే అధికారు లు స్పందించి ఆమెకు ఫించన్ అందించి ఆదుకోవా ల ని పలువురు కోరుతున్నారు.

# జగనన్న ఇండ్ల పట్టాలు పంపిణీ



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి : మండలంలోని జడవల్లి గ్రామంలో బుధవారం జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. స్థానిక శాసన సభ్యులు కిలారి వెంకట రోశయ్య పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ముఖ్యఅతిథిగా పాల్గొని జగనన్న ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు . 31మంది లబ్ధిదారులకు ఆయన అందజేసిన అనంతరం ఒక ప్లాట్ కు శంకుస్థాపన గావించారు. అదేవిధంగా ఇళ్ల ప్లాట్ లలో మంచి నీరు, వాటర్ కుళాయిలతో సౌకర్యం కూడా కల్పించి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో తహశీల్దార్ డి. పద్మనాభుడు, హౌసింగ్ డి.ఇ. రమేష్ , ఇ ఓ పి ఆర్ డి నాగానంద్, గ్రామ సర్పంచ్ పిల్లి ఇందిరా ప్రియదర్శిని, మాణిక్యరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ బొనిగల వేణు ప్రసాద్, జిల్లా వ్యవసాయశాఖ సలహా మండలి సభ్యులు వడ్రాణం ప్రసాద్ రావు తదితర వైకాపా గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# కోవిడ్ తో తల్లిదండ్రులను కోల్పోయి అనాధలైన పిల్లల సంరక్షణ కోసం గృహ సందర్శన చేసిన జిల్లా స్థానిక అధికారుల బృందం



జగ్గయ్యపేట23జూన్(ప్రజాపాలన) జగ్గయ్యపేట మం డలం ఐసిడిఎస్ చిల్లకల్లు ప్రాజెక్ట పరిధిలోగల,కోవిడ్ మహమ్మారి బారిన పడి తల్లిదండ్రులు మృతిచెంది అ నాధలైన పిల్లల సంరక్షణకై గృహ సందర్శన నిమిత్తం జగ్గయ్యపేట పట్టణంలో పలుచోట్ల సంబందిత జిల్లా ,స్థానిక అధికారులు పరిశీలించారు,ఈ సందర్భంగా గృహ సందర్శన చేసిన ఏపిడి శ్రీమతి ఎం ప్రమీల రా ణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబరు 243 ప్రకారం తల్లిదండ్రులిద్దరు కోవిడ్ బారినపడి చనిపో యి అనాధలుగా మిగిలిన 18 సంవత్సరాలు లోపు పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఆర్థి క సహాయాన్ని పిల్లల ఒక్కొక్కరికి చైల్డ్,సంరక్ష కుడు ,మండల ఎమ్మార్వో,సిడిపిఓ లలో జాయింట్ బ్యాంక్ అక్కౌంట్ లో ఫి క్సడ్ డిపాజిట్ చేయడం జరుగుతుం దని,దాని మీద వచ్చే నికర వడ్డీ ని ప్రతి మూడు నెల లకు ఒకసారి పిల్లల సంరక్షణ కొరకు తీసుకొని ఖర్చు చేయాల్సి ఉంటుందని ఆమె తెలియజేసారు.25 సం వత్సరాలు పూర్తయిన తర్వాత పిల్లలకు ప్రభుత్వం వారు ఫిక్సడ్ చేసిన డబ్బులు అందుతాయని ఆమె తెలియజేశారు,సింగిల్ పేరెంట్ మృతి చెందిన వారి పిల్లలకు కూడా ప్రభుత్వం నెలకు 500 రూపాయలు ప్రస్తుతం చెల్లిస్తుందని,ఇది కాకుండా పిల్లల సంరక్షణ బాధ్యత గా సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ప్రతి పి ల్లవాడికి రెండు వేల రూపాయల డబ్బులు ఇచ్చే వి ధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆమె తె లియజేశారు,ఇప్పటికే జగ్గయ్యపేట పట్టణంలో కోవిడ్ ఆరఫన్ కింద ఇద్దరికీ 10 లక్షల రూపాయలు మంజూ రైనట్లు ఆమె తెలియజేసారు.రాష్ట్ర ప్రభుత్వం సెమీఆ రఫన్ క్రింద అనగా తల్లితండ్రులో ఏ ఒక్కరు మృతి చెందిన వారి తాలూకా పిల్లలున్న నెలకు 500 రూ పాయలు ప్రోత్సహిస్తోందని ఆమె తెలియజేశా రు,రా ష్ట్ర ప్రభుత్వం కోవిడ్ ఆరఫన్ నే, సెమీఆరఫన్ స్కీం క్రింద పరిగణనే కాకుండా నాన్ కరోనాతో మృతి చెం దిన పిల్లల సంరక్షణ కూడా ఈ పథకం ద్వారా లబ్ధిచేర్చే విషయమై ప్రభుత్వ పరిశీలినలో ఉన్నట్లు ఆమె తెలియజేశారు,యూత్ ఫర్ సేవ కింద కూడా 243 జీవో ప్రకారం అటువంటి వారిని ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు తీసుకెళుతున్నట్లు,వాళ్ల చదువులు, సంరక్షణ కొరకు సంవ త్సరానికి 59 వేల రూపాయలు అందించే ప్రయత్నం చేస్తుందని ఆమె తెలియజేసారు,ఈ సందర్భంగా జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు ఐసిడియస్ ప్రాజెక్ట్ ఇంచార్జి సిడిపిఓ లక్ష్మీ బార్గవి మరియు ఏసిడిపి ఓ కే గ్లోరి మాట్లాడుతూ జగ్గయ్యపేట ప్రాజెక్టు పరిధిలో ఇ ప్పటికే కోవీడు కింద మృతి చెందిన తల్లిదండ్రుల పిల్ల ల అర్జీలు 64 మరియు నాన్ కోవీడు క్రింద మృతిచెం దిన తల్లిదండ్రుల పిల్లల అర్జీలు 91 ఇప్పటికీ అందా యని,వీటిని ప్రభుత్వ పరిశీలన కోసం పంపించామని వారు తెలియజేశారు,అనాధ పిల్లల సంరక్షణ ప్రభు త్వ బాధ్యత అని,ఆ దిశగా ప్రతి నెల పిల్లల సంరక్షణ పట్ల హెూమ్ విజిట్ చేసి వారి యోగక్షేమాలను ప్రభుత్వానికి నివేదిస్తున్నట్లు వారు తెలియజేసారు,ఈ కా ర్యక్రమంలో చైల్డ్ లైన్ డిసిపిఓ లు విజయ్, జాన్సన్, హెబ్సిబా మరియు గ్రేడ్ వన్ సూపర సూపర్వైజర్ కే ఉష రాణి,అంగన్వాడీ టీచర్లు టి రత్నకుమారి, దండా కె సీతామహాలక్ష్మి,నాగమణి,సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# సినిమాసోర్ట్

## ‘స్టాండ్ అప్ రాహుల్’ లో డిఫరెంట్ లుక్ లో బొల్లమ్మ..!




‘చూసి చూడంగానే’ సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెట్టిన ముద్దుగుమ్మ వర్ష బొల్లమ్మ.. ‘జాను’ రీమేక్ తో తెలుగు ప్రేక్షకులను మెప్పించింది. ఈ క్రమంలో ‘మిడిల్ క్లాస్ మెలోడీస్’ చిత్రంలో హీరోయిన్ గా నటించి మంచి సక్సెస్ అందుకుంది. ఇప్పుడు రాజ్ తరుణ్ హీరోగా నటిస్తున్న “స్టాండ్ అప్ రాహుల్” సినిమాతో పలకరించబోతోంది బొల్లమ్మ. ‘కుర్చుంది చాలు’ అనేది దీనికి ఉపశీర్షిక.ఇప్పటికే విడుదలైన ‘స్టాండ్ అప్ రాహుల్’ సినిమాలోని రాజ్ తరుణ్ ఫస్ట్ లుక్ మంచి రెస్పాన్స్ తెచ్చుకుంది. ఈ క్రమంలో తాజాగా హీరోయిన్ వర్షా బొల్లమ్మ పాత్రకు సంబంధించిన లుక్ ని చిత్ర యూనిట్ రిలీజ్ చేసింది. ఈ పోస్టర్ లో వర్ష పళ్లకు క్లిప్ పెట్టుకుని డిఫరెంట్ లుక్ లో కనిపిస్తోంది. పెద్ద కళ్ళద్దాలు పెట్టకొని ఉన్న బొల్లమ్మ.. కొత్త హెయిర్ స్టైల్ తో విభిన్నమైన కాస్ట్యూమ్స్ ధరించి ఉంది.ఇందులో ఆమె శ్రేయా రావ్ అనే యువతి పాత్రలో నటిస్తోందని మేకర్స్ వెల్లడించారు. తాజాగా విడుదలైన పోస్టర్ చూస్తుంటే వర్షా బొల్లమ్మ కెరీర్ లో ఫస్ట్ టైం ఇలాంటి వైవిధ్యమైన రోల్ లో కనిపించబోతున్నట్లు అర్థం అవుతోంది. ‘స్టాండ్ అప్ రాహుల్’ చిత్రానికి సాంటో మోహన్ వీరంకి దర్శకత్వం వహిస్తున్నారు. సిద్ధు ముద్దా సమర్పణలో డ్రీమ్ టౌన్ ప్రొడక్షన్స్ మరియు హై ఫైవ్ పిక్చర్స్ పతాకాలపై ఈ సినిమా రూపొందుతోంది. ఈ కామెడీ ఎంటర్టైనర్ కి నంద్ కుమార్ అబ్బినేని – భరత్ మాగులూరి నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. స్వీకర్ అగస్తి సంగీతం సమకూరుస్తున్నారు. శ్రీరాజ్ రవీంద్రన్ ఛాయాగ్రహణం అందిస్తున్న ఈ చిత్రానికి రవితేజ గిరిజాల ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు. ‘స్టాండ్ అప్ రాహుల్’ సినిమా రాజ్ తరుణ్ – వర్ష బొల్లమ్మ లకు ఎలాంటి గుర్తింపు తెచ్చిపెడుతుందో చూడాలి.

## లేడీ సూపర్ స్టార్ మూవీలో సూపర్ స్టార్ విలన్!!



సౌత్ లేడీ సూపర్ స్టార్ నయనతార కరోనా సమయంలో కూడా జోరు తగ్గలేదు. ఇప్పటికే ముక్కుత్తు అమ్మన్ సినిమా ను డైరెక్టర్ ఓటీటీ ద్వారా విడుదల చేసిన నయతార ప్రస్తుతం నేత్రికన్ సినిమా తో విడుదలకు సిద్దంగా ఉంది. థియేటర్లు లేదా ఓటీటీ ఏదో ఒక మార్గంలో అతి త్వరలోనే ఆ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్దంగా ఉంది. ఇక ఈమె రజినీకాంత్ తో నటించిన అన్నాత్తై సినిమా షూటింగ్ ముగించుకుని విడుదలకు సిద్దంగా ఉంది. మరో వైపు ప్రియుడి దర్శకత్వంలో ఒక సినిమాను చేస్తోంది. విజయ్ సేతుపతి మరియు సమంతలు కూడా ఆ సినిమాలో కీలక పాత్రల్లో నటించబోతున్నారు. ఇక మరో సినిమా గురించి ప్రస్తుతం ఇంట్రెస్టింగ్ పుకారు ఇండస్ట్రీ వర్గాల్లో షికార్లు చేస్తోంది.ప్రముఖ నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ వారు నయనతారతో వరుస చిత్రాలకు ఒప్పందం చేసుకున్నట్లుగా తెలుస్తోంది. అందులో మొదటి సినిమా పాన్ ఇండియా సినిమా గా భారీ బడ్జెట్ తో రూపొందబోతుందట. ఆ సినిమా లో నయనతార పవర్ ఫుల్ రోల్ లో కనిపించబోతుందని.. అదే సినిమా లో కన్నడ సూపర్ స్టార్ సుదీప్ విలన్ గా నటించబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. వీరిద్దరికి తెలుగు మార్కెట్ లో కూడా మంచి పేరు ఉంది. కనుక తమిళం.. కన్నడంతో పాటు టాలీవుడ్ లో కూడా ఈ కాంబో మూవీ కి మంచి బజ్ ఉండే అవకాశం ఉంది. కనుక ఖచ్చితంగా ఈ సినిమా నయన్ స్టార్ డమ్ ను మరింతగా పెంచుతుందని అంతా నమ్మకంగా ఉన్నారు.లేడీ సూపర్ స్టార్ మూవీలో కన్నడ సూపర్ స్టార్ సుదీప్ నటించబోతున్నాడనే వార్తలు ప్రస్తుతం తమిళ మీడియాలో ప్రముఖంగా వస్తున్నాయి. డ్రీమ్ వారియర్ వారు సుదీప్ ను సంప్రదించగా నయన్ మూవీలో నటించేందుకు తనకు ఎలాంటి అభ్యంతరం లేదని క్లారిటీ ఇచ్చాడు. సుదీప్ గతంలో విలన్ గా నటించాడు. కనుక నయన్ మూవీలో ఆయన నటించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడనే వార్తలు వస్తున్నాయి. అధికారిక ప్రకటన ఒకటి రెండు వారాల్లో వచ్చే అవకాశం ఉంది. డ్రీమ్ వారియర్ వారు ఈ ప్రాజెక్ట్ కు సంబంధించి భారీగా ఖర్చు చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

# మూడు పోయినా మరో మూడు బిగ్ ఛాన్స్



చిన్న వయసులోనే సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ గా పేరు దక్కించుకున్న అనిరుధ్ రవిచందర్ ప్రస్తుతం కోలీవుడ్ లో సూపర్ స్టార్స్ కు మోస్ట్ వాంటెడ్. తమిళంలో ఏడాదికి అరడజనుకు తగ్గకుండా సినిమాలు చేస్తున్న అనిరుధ్ తెలుగు లో ఇప్పటి వరకు మూడు సినిమాలకు ట్యూన్స్ అందించాడు. మొదటగా పవన్ కళ్యాణ్.. త్రివిక్రమ్ కాంబోలో వచ్చిన అజ్ఞాతవాసి. ఆ సినిమా ఫ్లాప్ అవ్వడంతో పాటలను జనాలు పట్టించుకోలేదు. అయినా ఆ పాటలు తెలుగు ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్లుగా లేవని కూడా టాక్ వచ్చింది. ఆ తర్వాత జెర్సీ మరియు గ్యాంగ్ లీడర్ సినిమా లకు గాను అనిరుధ్ తో నాని వర్క్ చేశాడు.ఆ రెండు సినిమాలు కమర్షియల్ గా నిరాశ పర్చాయి. కాని అందులోని పాటలకు పర్వాలేదు అన్నట్లుగా టాక్ వచ్చింది. సినిమా లు హిట్ కాక పోవడంతో అనిరుధ్ కు ఆఫర్లు లేవు. టాలీవుడ్ లో ఆయన చేసిన మూడు సినిమా లు కమర్షియల్ గా ఫ్లాప్ అవ్వడం వల్ల మళ్లీ తెలుగులో ఆయనకు ఆఫర్లు పెద్దగా రాలేదు. అదే సమయంలో కోలీవుడ్ లో వరుసగా పెద్ద హీరోల సినిమా లు చేసే అవకాశం రావడంతో టాలీవుడ్ పై ఆయన ఫోకస్ పెట్టలేదు. ఇప్పుడు ఒకే సారి మూడు బిగ్ ప్రాజెక్ట్ లు ఆయన తలుపు తడుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి.ఇప్పటికే కన్ఫర్మ్ అయిన శంకర్ మరియు రామ్ చరణ్ ల కాంబో మూవీ కోసం నిర్మాత దిల్ రాజు సంగీత దర్శకుడిగా అనిరుధ్ కు అడ్వాన్స్ ఇచ్చినట్లుగా తెలుస్తోంది. ఇక ఎన్టీఆర్.. కొరటాల శివ ల కాంబోలో రూపొందబోతున్న సినిమాకు గాను ఈ యువ మ్యూజిక్ డైరెక్టర్ ను ఎంపిక చేస్తున్నారని తెలుస్తోంది. ఈ సినిమాలు మాత్రమే కాకుండా త్రివిక్రమ్ మరో సారి అనిరుధ్ కు అవకాశం ఇవ్వబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. మహేష్ బాబుతో త్రివిక్రమ్ చేస్తున్న సినిమా కు గాను ఈయన్ను మ్యూజిక్ డైరెక్టర్ గా పరిశీలిస్తున్నారట. ఒకే సారి మూడు పెద్ద ఆఫర్లు రావడంతో ఈ సంగీత దర్శకుడు ఒకటి రెండేళ్లలో టాలీవుడ్ లో మోస్ట్ బిజీ అండ్ స్టార్ మ్యూజిక్ కంపోజర్ గా నిలిచే అవకాశం ఉందంటున్నారు.

# మళ్లీ ‘సలార్’.. మరి రాధేశ్యామ్ ఎప్పుడు?




యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న రాధే శ్యామ్ సినిమా కోసం అభిమానులు దాదాపుగా రెండేళ్ల నుండి వెయిట్ చేస్తున్నారు. సాహో సినిమా సమయంలో షూటింగ్ ప్రారంభం అయ్యింది. సాహో విడుదల అయిన ఆరు నెలల లోపే రాధే శ్యామ్ విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయని అప్పట్లో వార్తలు వచ్చాయి. కాని ఆరు నెలలు కాదు కదా రెండు సంవత్సరాలు అయినా కూడా ఇంకా షూటింగ్ పూర్తి అవ్వలేదు. షూటింగ్ అదుగో ఇదుగో అంటూ జరుపుతున్న సమయంలో కరోనా రావడం వల్ల మరింత ఆలస్యం అయ్యింది. వారం నుండి పది రోజుల షెడ్యూల్ మాత్రమే బ్యాలన్స్ ఉందని.. అది జులై మొదట్లోనే పునః ప్రారంభించి ముగించే అవకాశం ఉందని అంతా భావించారు.రాధే శ్యామ్ చివరి షెడ్యూల్ అలా ఉంచి సలార్ చిత్రీకరణ లో ప్రభాస్ పాల్గొనబోతున్నాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. సలార్ పీఆర్ టీమ్ నుండి అందుతున్న సమాచారం ప్రకారం జులై 1 న సలార్ షూటింగ్ హైదరాబాద్ లో పునః ప్రారంభం కాబోతుందట. అందుకు సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే ముమ్మరంగా సాగుతున్నాయని వారు అనధికారికంగా చెప్పారు. ఈ నెల చివరి వారంలో ప్రశాంత్ నీల్ అండ్ టీమ్ హైదరాబాద్ చేరుకుంటారని తెలుస్తోంది.సలార్ చిత్రీకరణ మొదలు పెట్టబోతున్న నేపథ్యంలో రాధే శ్యామ్ పరిస్థితి ఏంటీ అంటూ అభిమానులు ప్రశ్నిస్తున్నారు. మొదట రాధేశ్యామ్ ను పూర్తి చేసే థియేటర్లు రన్ అయ్యే సమయంకు వెంటనే విడుదల చేయవచ్చు కదా అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాని యూవీ వారు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా చేద్దాంలే అన్నట్లుగా రాధే శ్యామ్ ను పక్కకు పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సలార్ ఈ షెడ్యూల్ తర్వాత అయినా రాధే శ్యామ్ ఉంటుందా చూడాలి. ఆదిపురుష్ షూటింగ్ కూడా ఉంది కనుక రాధే శ్యామ్ కు ప్రభాస్ ఎప్పుడు డేట్లు కేటాయిస్తాడు అనేది తెలియాల్సి ఉంది.

# మహేష్ మేనల్లుడి చిత్రానికి ‘హీరో’ టైటిల్ ఖరారు.. ఆకట్టుకుంటున్న టీజర్..!




సూపర్ స్టార్ కృష్ణ మనవడు.. మహేష్ బాబు మేనల్లుడు.. ఎంపీ జయదేవ్

గల్లా తనయుడు అశోక్ గల్లా హీరోగా పరిచయ అవుతున్న సంగతి తెలిసిందే. యంగ్ డైరెక్టర్ శ్రీరామ్ ఆదిత్య తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి “హీరో” అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ ఖరారు చేశారు. తాజాగా ఈ విషయాన్ని వెల్లడించిన మహేష్ బాబు.. సినిమాకి సంబంధించిన టైటిల్ టీజర్ ను విడుదల చేశారు. “అశోక్ నీ ఫస్ట్ సినిమా టైటిల్ ను లాంచ్ చేయడం కంటే సంతోషమైనది లేదు. టీజర్ చాలా ఆసక్తికరంగా ఉంది. HERO ప్రయాణం ప్రారంభమవుతుంది” అని ట్వీట్ చేసిన మహేష్ చిత్ర బృందానికి విషెస్ అందించారు.అశోక్ కౌబాయ్ గా ఎంట్రీ ఇస్తున్న విజువల్స్ తో “హీరో” సినిమా టైటిల్ టీజర్ ఆసక్తికరంగా ప్రారంభమైంది. ‘టక్కరి దొంగ’ తరహాలోనే ఈ సినిమాలో కూడా ట్రైన్ ఎపిసోడ్ మేజర్ హైలైట్ గా నిలవనుందని తెలుస్తోంది. అంతేకాదు ఇందులో యంగ్ హీరో జోకర్ గెటప్ లో కనిపించి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. టైటిల్ టీజర్ ని బట్టి చూస్తే ‘హీరో’ సినిమాలో మంచి యాక్షన్ సీక్వెన్స్ ఉన్నాయని అర్థమవుతుంది. అలానే ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ తో లవ్ స్టోరీ సన్నివేశాలు కూడా ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉన్నాయి. ఇక టీజర్ చివర్లో జోకర్ లుక్ లో అశోక్ గల్లా కన్నింగ్ స్మైల్ హైలెట్ అని చెప్పాలి.‘హీరో’ ఫస్ట్ లుక్ పోస్టర్స్ లో అశోక్ గల్లా హ్యాండ్సమ్ గా కనిపిస్తున్నారు. అలాగే ఫస్ట్ లుక్ పోస్టర్ లో కనిపిస్తున్న స్టార్ సింబల్ గన్ను బుల్లెట్ మరియు ఫిలిం రోల్ సినిమాపై మరింత ఆసక్తిని క్రియేట్ చేస్తున్నాయి. ఇక టైటిల్ టీజర్ తో హీరో అశోక్ తన ప్రతిభను చాటుకునే ప్రయత్నం చేసి.. ప్రేక్షకుల మెప్పుపొందారు. శ్రీరామ్ ఆదిత్య మేకింగ్ స్టైల్ కి.. రిచర్డ్ ప్రసాద్ కెమెరా పనితనం – జిబ్రాన్ స్టైల్ ఆఫ్ మ్యూజిక్ దీనికి అదనపు ఆకర్షణగా నిలిచాయి. ప్రవీణ్ పూడి ఎడిటింగ్ వర్క్ చేశారు. ‘హీరో’ సినిమా టైటిల్ టీజర్ సినిమాపై ఇటు ప్రేక్షకుల్లోనూ అటు ఇండస్ట్రీ వర్గాల్లోనూ అంచనాలు పెంచేసింది.డిఫరెంట్ ఎంటర్టైనర్ గా రూపుదిద్దుకుంటున్న “హీరో” చిత్రంలో జగపతిబాబు – నరేష్ – కౌశల్యా – వెన్నెల కిశోర్ – సత్య – అర్చన సౌందర్య – మైమ్ గోపి – అజయ్ ప్రభాకర్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. సూపర్ స్టార్ కృష్ణ – గల్లా అరుణకుమారి సమర్పణలో ఈ సినిమా రూపొందుతోంది. అమర్ రాజా మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై పద్మావతి గల్లా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చంద్రశేఖర్ రావిపాటి ఈ సినిమాకి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. దాదాపుగా షూటింగ్ పూర్తి చేసుకున్న “హీరో” చిత్రం విడుదలకు సిద్దమవుతోందని మేకర్స్ ప్రకటించారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com